




## విధుల పట్ల అలసత్వం వహించొద్దు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 19, జూన్ 2025 16 పేజీలు






2 లో..

# స్థానిక ఎన్నికలు మరింత.. ఆలస్యం

గ్రామాల్లో చల్లబడ్డ ఎన్నికల వాతావరణం

- బీసీ డిక్లరేషన్ అమలుకు డిమాండ్
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలంటున్న బీసీ సంఘాలు
- కేంద్ర మంత్రులు సైతం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి
- బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మరింత జాప్యం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ఈనెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ప్రకటించడం తో ఒక్కసారిగా గ్రామాల్లో స్థానిక సందడి ప్రారంభమైం ది. ఎన్నికల వాతావరణం నెలకొంది. రాజకీయపక్షాలన్నీ స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్నారు. ఇది నేపద్యంలో జూన్ 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎవరూ మాట్లాడవద్దని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అంశంపై కోర్టు నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలపై ముందుకు వెళ్లాలని మంత్రివర్గ సహచరులతో ముఖ్యమంత్రి అభిప్రాయ పడినట్లు పార్టీ వర్గాల బోగట్ట. అధికారులు ఎవరూ లేకుండా కేవలం మంత్రులతోనే నిర్వహించిన సమావేశంలో ఇకముందు స్థానిక సంస్థల ఎన్నికలపై ఎవరు మాట్లాడవద్దని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు పార్టీ శ్రేణులు అంటున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణకు మరింత సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :

# పొంగులేటి పర్యటనతోనైనా.. రెవెన్యూ డివిజన్ కేంద్రాల కల నెరవేరేనా?

ఆలేరు, మోత్కూరు ప్రాంతాల ప్రజానీకం ఆశగా ఎదురుచూపు



భువనగిరి – ప్రభాతవార్త

ఆలేరు, మోత్కూరు మండలాల్లో వేరువేరుగా రెవిన్యూ డివిజన్ కేంద్రాలను ఏర్పాటు ఓ దీర్ఘకాలిక ప్రజా శ్రయమైన ఆకాంక్షగా కొనసాగుతుంది. దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమాలు, ప్రజా వినతులు, రాజకీయ హామీలు, ఇవన్నీ మానవశ్రమ, నమ్మకం, నిరీక్షణల జోడుగా నిలిచాయి. కానీ ఈ కల ఇంకా వాస్తవ రూపం దాల్చలేదు. ఏళ్ల తరబడి నుంచి రెవిన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని చేస్తున్న ఆందోళనలు రోజు రోజుకు కార్యాచరణ ఆందోళన కార్యక్రమాల నడుమ ముందుకు సాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, మోత్కూరు పట్టణ కేంద్రాలను రెవిన్యూ డివిజన్ కేంద్రాలుగా ఏర్పాటు





2 లో..





2 లో..

# బడి పక్కనే... డంపింగ్ యార్డ్

- -ఈ బడికి మేము వెళ్ళం బాబో...!
- -ముక్కులు మూసుకొని విద్యనభ్యసించడం మా వల్ల కాదు
- -విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం
- -దృష్టి సారించని ప్రభుత్వ యంత్రాంగం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :

తాజాగా విద్యార్థులు వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలకు తిరిగి వెళ్లే సమయం ఆసన్నమైంది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం లాంచనంగా బడిబాట కార్యక్రమం చేపట్టింది. ప్రైవేటు పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలు ముద్దు... అనే నినాదంతో ఉపాధ్యాయులంతా కలిసి ఊరు ఊరంతా పిల్లలతో కలియతిరిగి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత రాత పుస్తకాలు, వర్క్ బుక్ లు, ఉచిత యూనిఫామ్ లు, ఉచిత భోజనం, వారానికి మూడుసార్లు కోడుగుడ్డు లతోపాటు సహజ సిద్ధమైన వాతావరణం లో పాఠ్య బోధన వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. వీరి అవగాహన తీరుకు ఆకర్షితులైన తల్లిదండ్రులు

# స్థానిక సంస్థల ఎన్నికల మరింత ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఇది ఇలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నారు. రాష్ట్ర శాసనసభలో బిల్లు కూడా ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వానికి పంపారు. కేంద్ర ప్రభుత్వము అనుమతిస్తే అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము సిద్ధంగా ఉంది. ఈ మేరకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పార్టీలకతీతంగా బీసీ సంఘాల నేతలంతా ఆందోళనలో పాల్గొన్నారు. నేటికీ కేంద్ర ప్రభుత్వము 42 శాతం రిజర్వేషన్లు బిల్లుకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంతో ఎన్నికల నిర్వహణ లో ఆలస్యం జరగనుంది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారము 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రంపై ఒత్తిడి తేవాలంటున్నాయి. హైదరాబాదులో ఈనెల 17న స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు అమలు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని బీసీ సంఘాలు నిర్వహించాయి. సదరు సమావేశంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ను ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. 2029 లో బీసీ బిడ్డ సీఎం నినాదంతో ఏకం అవ్వాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయక తప్పడం లేదు. రాష్ట్రంలోని బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో బిజెపికి సైతం ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంతో చర్చించాలని కోరుతున్నారు. తమిళనాడు రాష్ట్రం తరహాలో కేంద్ర ప్రభుత్వము 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. నేను పక్షంలో పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యమై ఊవెత్తున ఉద్యమిస్తామని అంటున్నారు. ఇది ఇలా ఉండగా బీసీల రిజర్వేషన్ల కోసం జూలై 17న రైలు రోకో కార్యక్రమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరు సాగిస్తామని ఆమె పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని లేని పక్షంలో బీసీ సంఘాల నాయకులందరినీ కలుపుకొని ఉద్యమాలను కొనసాగిస్తామని కవిత పేర్కొనడంతో బీసీ సంఘాల నేతలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఆమె పోరాటానికి తమ మద్దతు ఇస్తామంటున్నారు. ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో ఆలోచనలో పడింది. రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం తర్వాతే ఎన్నికలపై ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. బీసీలు మాత్రం రిజర్వేషన్లు అమలు చేయాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఎంత మాత్రం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే అధికార పార్టీ కి ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలే అవకాశం లేకపోలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్త గ్రామపంచాయతీలలో జరగబోయే ఎన్నికల్లో కొత్త సర్పంచులు కొలువుదీరనున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 31 జడ్పిటిసిలు, 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్తులు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీలు కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 141 వార్డులు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు 171 వార్డులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు 104 వార్డులు ఉన్నాయి. 42!! రిజర్వేషన్లు అమలు చేస్తే గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలలో సైతం పోటీ చేసి గెలిచేందుకు బీసీలు సమాయత్తమవుతున్నారు. జరగబోయే ఎన్నికలలో పోటీ చేయకపోతే మరో ఐదు ఆరు సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని భావిస్తూ ఈసారి ఎన్నికల్లోనే రిజర్వేషన్లు అమలు చేసేలా పోరు సాగించేందుకు బీసీలు సిద్ధమవుతున్నారు. ఏ రాజకీయ పార్టీ నాయకుడైన ఈసారి రిజర్వేషన్లు అమలు జరపటం కష్టమని అంటే వెంటనే బీసీ సంఘాల నేతలు ఖండిస్తున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో కొంత జాప్యం జరిగే అవకాశం కనిపిస్తుంది.

# రెవెన్యూ శాఖ మంత్రి పర్యటనతోనైనా..

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలనే డిమాండ్ దశాబ్దాలుగా ఒక కలలా మారింది. రాజకీయాల మార్పు, హామీల వర్షం, ప్రజా ఉద్యమాలు ఎంతగా జరిగినా ఈ ప్రాదేశిక హక్కు మాత్రం ఇప్పటికీ వాస్తవ రూపం దాల్చలేదు. ప్రతి ఎన్నికల ముందు మాదిరిగానే గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ అధికారంలోకి వస్తే ఆలేరు, మోత్కూరు పట్టణ కేంద్రాలను రెవిన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిరు. కానీ ఆ వాగ్దానాలు నేటికీ నీటి మూటలుగానే మిగిలాయి. అధికారపక్షం హామీలు నెరవేరక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

### ప్రజల ఆవేదన..

ఈ ప్రాంత ప్రజలు తమ హక్కు కోసం పలు మార్లు రాస్తారోకోలు, ధర్నాలు, వినతిపత్రాలు సమర్పించినా ఫలితం కనిపించలేదు. రెవిన్యూ సేవల కోసం 60 కిలో మీటర్ల దూరంలోని డివిజన్ కేంద్రాల వద్దకు దూర ప్రయాణాలు చేయాల్సిన ఆవేధన ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా వృద్ధులు, రైతులు, మహిళలు అదికారులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. మోత్కూరు, ఆలేరు రెవిన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జెండాలను ఎజెండాలను పక్కనపెట్టి స్థానిక నేతలు ఒక వేధికపైకొచ్చి అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలంటూ పాలకుల దృష్టికి తీసుకుపోయిన 18 నెలలు గడిచిపోతున్నా నేటికీ కార్యరూపం దాల్చడం లేదని ఈ ప్రాంతాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి పర్యటనపైననే గంపెడు ఆశలు..

నేతలు మారుతున్నా ఈ ప్రాంత ప్రజల రెవిన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు డిమాండ్ సమస్యలు నెరవేరడం లేదు. నేడు వివిధ అభివృద్ధి సంక్షేమ పనులను పరివలించడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటిస్తున్న రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనపైనే ఈ ప్రాంత ప్రజలు గంపెడు ఆశలు పెంచుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు, మోత్కూరు పరిసర ప్రాంతాల అఖిలపక్షాల నేతలు రెవిన్యూ డివిజన్ అంశాన్ని మరోసారి ప్రస్తావించనున్నారు. మంత్రి పర్యటనపై ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం వెలువడుతుందా..? అనే ప్రశ్నకు సమాదానం నేటి పర్యటనలో తెలుస్తుందనే ఆశలతో ప్రజలు ఎదురు చూస్తున్నారు.

### ప్రజల డిమాండ్..

మోత్కూరు పాత తాలూకా కేంద్రంగా అనేక పరిపాలన సౌలభ్యం దశాబ్దాల తరబడి నుంచి కొనసాగుతుంది. ఇటీవల నూతనంగా ఏర్పడిన అడ్డగూడూరు, గుండాల, మోత్కూరు, ఆత్మకూర్ మండలాలతో కలిపి మోత్కూరు కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ కేంద్ర ఏర్పాటు చేస్తే అనేక భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ ప్రాంత ప్రజానీకం అనేక మార్లు ఒక జెఎసి వేధికగా ఏర్పడి తమ చిరకాల ఆకాంక్ష నెఉరవేర్చాలంటూ ఆందోళన కార్యక్రమాలను వివిధ రూపాల్లో వినిపించుకున్న సందర్భాలు లేకపోలేదు. ఆలేరు, మోత్కూరు లాంటి పట్టణ కేంద్రాలు అబివృద్ధిలో వేగంగా ముందుకు పోతున్నాయి. పరిపాలనను మరింత సులభతరం చేయడంలో ఇది కీలకంగా నిలుస్తుంది. ప్రజలకు దగ్గరలోనే సేవలందించేందుకు ఇది తక్షణ అవసరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల ఆకాంక్షలకు గౌరవం ఇస్తే ఇది నిజమైన ప్రజా ప్రభుత్వానికి ఉదాహారణగా నిలుస్తుంది. రెవిన్యూ శాఖా మంత్రి పర్యటన ఫలితంగా ఈ ప్రాంతం ఒక కొత్త పాలనా అధ్యాయానికి నాంది పలకుతుందా? అన్నది చూడాల్సిందే.

# ప్రభుత్వ బడి... పక్కనే డంపింగ్ యార్డ్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ పాఠశాలలకే ముగ్గు చూపుతుంటారు.

కానీ ఈ భూధాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో ఇందుకు భిన్నం.... ఉపాధ్యాయులు సాయశక్తుల ఎంత ప్రయత్నించినా విద్యార్థులు మాత్రం ప్రభుత్వ పాఠశాలకు రావడానికి మొగ్గు చూపడం లేదు... విద్యార్థుల తల్లిదండ్రుల సైతం ససేమిరా అంటూ ఆ పాఠశాలకు ఎవరు పంపిస్తారండి బాబు అని తలలు పట్టుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం ఆ పాఠశాల పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్. విద్యార్థులు పాఠాలు అభ్యసించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే తమ మనసు నిశ్చలంగా ఉండి పాఠాలు బోధపడతాయి. కానీ పక్కనే డంపింగ్ యార్డ్ ద్వారా వచ్చే దుర్వాసన కారణంగా పిల్లలు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. ఇక చదువు ఏ రకంగా అభ్యసిస్తారో ఆ దేవుడికే ఎరుక. వివరాలలోకి వెళితే....

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అప్పటి మంత్రి మరియు భువనగిరి మాజీ ఎమ్మెల్యే అయిన ఉమా మాధవరెడ్డి హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మోడల్ స్కూల్ ను నిర్మించారు. కానీ తరువాత ఆ పాఠశాల పక్కనే డంపింగ్ యార్డ్ నిర్మించడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. నిత్యం వెదజల్లే దుర్వాసనతో తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఉన్నతాధికారుల సైతం ఈ పాఠశాల వైపు సందర్శించి విద్యార్థుల శాతం పెరగడానికి గల కారణాలను సమీక్షించిన దాఖలాలు లేవు. ఇప్పటి బాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఊరూరా తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న తరుణంలో సదరు తల్లిదండ్రులు ముఖం చాటేస్తున్నారు. ఈ సమస్యపై పలు విద్యార్థి సంఘ నాయకులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదు. ఈ బాధను విని నాధుడు ఎవరు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు జిల్లా యంత్రాంగం స్పందించి ప్రభుత్వ పాఠశాల వెంట ఉన్న డంపింగ్ యార్డ్ ను వేరే ప్రదేశానికి తరలించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అటు తల్లిదండ్రులు ... ఇటు విద్యార్థి సంఘ నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# విధుల పట్ల అలసత్వం వహించొద్దు...

**మోతె జూన్ 18 ప్రభాతవార్త**

విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, కస్తూర్బా పాఠశాల, జడ్పీ పాఠశాల, అంగన్వాడి కేంద్రం 1, గ్రోమోర్ కేంద్రాలను బుధవారం పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డ్రెస్సింగ్ రూమ్ ,స్టోర్ ,ఫార్మసీ ,ప్రసూతి గది ఆపరేషన్ థియేటర్లను ఏఎంసి రిజిస్టర్ పరిశీలించారు. రోగుల గదిని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. వైద్యురాలు బిందును ఓపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణంతో పాటు గదులను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా పాఠశాలలో తయారుచేసిన ఆహార పదార్థాలను కూరలను స్వయంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం 1లో చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఎలా జరుగుతుందని టీచర్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వద్ద ఉన్న మురికి కాలువలో చెత్త ఉండడాన్ని గమనించి వెంటనే శుభ్రం పరచాలని ఎంపీడీవో ఆంజనేయులును ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించి పిల్లల అందిస్తున్న కూరగాయల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గదిలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ స్థితిగతులను, మూత్రశాలలను ఎప్పటికప్పుడు. పరిశుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పై భాగంలో పరిశీలించి నీళ్లు ఉండటం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మన గ్రోమోర్ ఎరువులు వివరాల రికార్డును పరిశీలించి, స్టాక్ రిజిస్టర్ లు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎరువులు విత్తనాలు పట్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులకు చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్ , డీఈఓ జ్యోతి , ఎంపీడీవో ఆంజనేయులు ,ఫార్మసిస్ట్ విజయశ్రీ, ఉపాధ్యాయులు లక్ష్మి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు శిక్ష తప్పదు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,

**నల్గొండ టౌన్ జూన్ 18,ప్రభాతవార్త:**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులను స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, నల్గొండ వారి ముందు హాజరుపరచగా ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష మరియు రూ 1000/ జరిమానా, మరొకరికి ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.2000 జరిమానా విధించారని మరియు ఇద్దరికి రూ. 10000 జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ జి.మహాలక్ష్మయ్యను మరియు సిబ్బందిని అభినందించారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పెండింగ్లో ఉన్న వేతనాలను వేంటనే విడుదల చేయాలి

**జూన్ 18 ప్రభాతవార్త తిప్పర్తి** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని చేయాలని సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం తిప్పర్తి ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ గారికి జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిక్షం పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు పెండింగ్ లో వేతనాలు ఉండడంతో కార్మికుల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని వారిని పర్మినెంట్ చేస్తామని కనీస వేతన నిర్ణయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన వాటిని తుంగలో తొక్కి కార్మికులను ఇబ్బంది గురి చేస్తుందని వెంటనే ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్



చేశారు జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య పి సైదులు పాలడుగు చంద్రయ్య చిట్టి మల్ల బిక్షం జానయ్య ప్రమీల సంధ్య ఇమామ్ లింగయ్య యాదయ్య పరశురాములు వెంకన్న పరమేష్ శివ రాజు వెంకటమ్మ మల్లయ్య రాములు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం

*నల్గొండ టౌన్ జూన్ 18, ప్రభాతవార్త:*



నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఎమ్.ఎల్. హెచ్. పి. లకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించడం జరిగినది. ఇందులో భాగంగా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు అవసరం ఉన్నవాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని 3 నెలలలోపే గుర్తించి వారికి సరియైన సేవలు సూచనలు చేయాలని సూచించారు. సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు. ఈనెలాఖరు లోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవూర పీ.ఎచ్.సి. లలో మంచిగా సేవలందించి నందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ ప్రతి సబ్ సెంటర్లో ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు ఖియోగ డేఖి నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం వహించేటట్టు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కృష్ణ కుమారి మరియు డాక్టర్ తిరుపతి రావు, డెమో విష్ణు, డిపిఓ, వైద్యాధికారులు, సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**పెద్దవూర జూన్ 18 ప్రభాతవార్త** ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ అన్నారు. బుధవారం పోతునూరు, పెద్దవూర గ్రామాలలో హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. ప్రతి యేటా విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్త కాలు, ఉపకార వేతనాలు అందజేస్తారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ ఫార్మసి వంటి పై తరగుతుల్లో చేరితే ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని, ఇటువంటి సదుపాయాలను విద్యా ర్థులు ఉపయోగించు కోవాలని అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు శిల్ప, ఆదిరెడ్డి, వెంకట్ నాయక్, బాలరాజు పాల్గొన్నారు.



## భూ భారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 18** నిడమనూరు మండలం తుమ్మడం గ్రామపంచాయతీలోని రెవెన్యూ సదస్సులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతాయని బుధవారం రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. తుమ్మడం గ్రామంలో రైతులు దరఖాస్తులు 283 మంది అర్జీలు పెట్టుకున్నారు. రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ సభ్యుడు ముంగి శివ మారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లి రమేష్, ఆర్. ఐ,లు సందీప్, రాజిరెడ్డి, సర్వేయర్ విజయ్ కుమార్, సెక్రటరీ లింగయ్య, మాజీ సర్పంచ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న కృషి అభినందనీయం

**పెద్దవూర జూన్ 18 ప్రభాతవార్త** పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఎంఈఓ తరి రాము అన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తమ్మడపల్లి, ఈదులగూడెం విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూ , పెన్నులు మరియు నోటి పుస్తకములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మ గూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జాని రెడ్డి ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వలికి నాగమ్మ, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. దాతలు వత్ర గోవింద రెడ్డి కుమారులు, వత్ర రామంజిరెడ్డి, వత్ర సైదిరెడ్డి లను అభినందించారు.



## భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలి

### కేంద్ర వనరుల అధికారి సంతోష్ కుమార్

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 18** నిడమనూరు మండలంలోని ముకుందా పురం, నారమ్మ గూడెం, రేగులగడ్డ, తుమ్మడం, వల్లభాపురం, నిడమనూరు, వేంపాడు, వెనిగండ్ల, మారుపాక, ఊట్కూరు, ముప్పారం, గుంటుపల్లి వంకాపురం గ్రామపంచాయతీలో మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన భూగర్భ జలాలను నిలువల ను పెంచాలని బుధవారంకేంద్ర జల సంఘం నోడల్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. ఆయా గ్రామాల్లో నీటి సంరక్షణ పనుల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ క్లస్టర్ ఈజీఎస్ ఏపీ డి బాలకృష్ణ, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, ఏపీవో శ్రీనివాస్ టెక్నికల్ అసిస్టెంట్లు, సైదులు, వెంకటరత్నం, శ్రీనివాస్, నరసింహారావు, సత్యవాణి, సైదులు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులు.

*నాగారం జూన్ 18 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈటూరు గ్రామానికి చెందిన నంగునూరి బయ్యమ్మ అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కరెంటు పోవడంతో ఇంటి ముందు వరండాలో నిద్రిస్తుండగా నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అక్కడే ఉన్న చీరతో తన రెండు చేతుల్ని మంచానికి కట్టి వేసి అరవకుండా నోట్లో గుడ్డలు పెట్టి మెడలో ఉన్న పావు తక్కువ రెండు తులాల నల్లపూసల తాడు ఇంట్లోకి వెళ్లి ట్రంకు పెట్టే మీద ఉన్న సంచిలో దాచిపెట్టిన దాదాపు నాలుగు తులాల బంగారు పెద్ద చైన్ మూడు తులాల పావు పుస్తెలతాడు చెక్కుడు సంచి నుంచి 2500 రూపాయలు దొంగిలించినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి ప్రసన్నకుమార్ సీఐ రఘువీర్ రెడ్డి లు పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు.

## ప్రాణం తీసిన ఈత సరదా... యువకుడి మృతి

*బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త:*

సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు మృత్యు ఒడిలోకి చేరిన సంఘటన మండల కేంద్రంలోని పెద్ద చెరువులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ మల్లికార్జున నగర్ కు చెందిన వెల్ల నందకుమార్ (23) తన కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౹ నరసింహస్వామి దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బీబీనగర్ చేరుకోగా ఇక్కడ కనిపించిన పెద్ద చెరువు లో సరదాగా ఇంత కొట్టేందుకు చెరువులోకి దిగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని స్థానికుల సహాయంతో మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కాగా నందకుమార్ కు వివాహం జరిగి నెల రోజులు గడిచిందని, ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన జరగడంతో కుటుంబ సభ్యుల రోదనలకు అంతులేకుండా పోయింది.

## చెక్కులు పంపిణీ

### యువజన కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్

**జూన్ 18 ప్రభాతవార్త తిప్పర్తి** తిప్పర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన రాచకొండ ధనలక్ష్మి ౹ ప్ర సందీప్ గౌడ్ రెండు చెక్కుల చొప్పున 1,20,000 మరియు తిప్పలమ్మ గూడెంకి చెందిన జీడిపల్లి సాయి భారత్ ప్ర లింగారెడ్డి రెండు చెక్కుల చొప్పున 68,000 చెక్కులను అందచేశారు.. పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో మెరుగైన ఆరోగ్య సేవలు పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నిధులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ..యువజన కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్లె ఎల్లయ్య, గుండు శ్రీను, బొంగరల అంజయ్య, ఆదిమూలం సురేష్ తదితరులు పాల్గొన్నారు..



## కనగల్ మండల సిపిఓగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావు

**కనగల్ మండలం జూన్ 18, ప్రభాతవార్త:** కనగల్ మండలం ప్రత్యేక అధికారిగా జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ పి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ఎంపీడీవో సిటీ జయరాం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు అండాలు, జూనియర్ అసిస్టెంట్లు గోవర్ధన బాబు, కార్తీక్, టైపిస్టు వెంకటరమణ, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సందీప్, వెంకన్న, సైదులు, ఆఫీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*

నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ వర్షాకాలం లో కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో హరి సింగ్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ఉండడానికి గ్రామ కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరూ కలిసి పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మురుగుకాలువలను శుభ్రపరచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, ఫాగింగ్ మిషన్లు రిపేర్ చేయించాలని, నీటి నిల్వ ఉన్న గుంటలపై మట్టి పోయించాలని, ప్రతి 10 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను విరిగి రిపోర్టర్ తో శుభ్రం చేయించాలని అన్నారు. ఏ ఉద్యోగి కూడా బాధ్యతారాహిత్యంగా ఉండకూడదని అన్నారు.త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న గారు మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం,



శుక్రవారం డ్రైడే పాటించాలని, నీటిని నిలువ ప్రదేశాలను గుర్తించి వెంటనే గ్రామ కార్యదర్శులకు తెలియజేసి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. మీరు నిలువ ఉన్నట్లయితే దోమలు పుట్టడానికి ఆస్కారం ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఇండ్లలో వారి పరిసర ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూసుకోవడం వల్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను బాధ్యతగా నిర్వహించి దోమల ద్వారా వ్యాపించి వ్యాధులను అరికట్టాలన్నారు.జూన్ 16 నుంచి 30 వరకు ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు జరుపుకుంటున్నామని, అతిసారం నుండి ఎలా నివారించుకోవచ్చు అని తెలియజేసారు.సురక్షితమైన త్రాగునీరు, తరచుగా చేతులు శుభ్రపరచుకోవడం, బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, టాయిలెట్ తర్వాత భోజనానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు.డిహైడ్రేషన్ నివారణ కొరకు ఓఆర్ఎస్ మరియు జింకు ప్రతి ఆశ కార్యవర్కర్త వద్ద, అంగన్వాడీ టీచర్ల వద్ద లభ్యం అవుతాయని చెప్పారు. విరోచనాలు అవుతున్నప్పుడు ప్రతి విరొచనం తర్వాత పిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలన్నారు.ఒక చెంచా త్రాగునీరు ,తల్లిపాలతో ఒక జింకు టాబ్లెట్లు బాగా కలిపి 14 రోజులపాటు తప్పక ఇవ్వాలన్నారు.నీళ్ల విరోచనాలు అవుతున్నా అనారోగ్యంగా ఉన్న కూడా తల్లిపాలు కొనసాగించాలని అనుబంధ పోషకాహారాన్ని అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ వై. శ్రీనివాస్, ఏపీవో రవి, ఎంపీ ఓ విజయ కుమారి, నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## లెక్చరర్ల అడ్మిషన్స్ డ్రైవ్



*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు అడ్మిషన్స్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నడిగూడెం మండలం లోని పలు గ్రామాలలో అదేవిధంగా కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రచారం చేపట్టారు. వాహనానికి మైక్ ఏర్పాటు చేసి కరపత్రాలు, ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహించారు. కళాశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న దాసు వ్యక్తిగతంగా స్వంత ఖర్చులతో ప్రచారం చేపట్టారు. మూడు రోజులుగా గ్రామా లలో ఫ్లెక్సీలు, కరపత్రాలు, స్టిక్కర్లతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ప్రచారం నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించేందుకు లెక్చరర్స్ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ నాయక్, లెక్చరర్లు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందలేదు



*మునగాల జూన్ 18 ప్రభాతవార్త*

రైతులకు రైతు భరోసా పూర్తిస్థాయిలో అందలేదని మండల రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచడం లో విఫలమైందని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున రైతులను మభ్య పెట్టేందుకు రైతు భరోసా కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యొక్క వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి అత్యధిక స్థానాలను బి ఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకునేలా పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండల వ్యాప్తంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవాసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం. కృష్ణ సీనియర్ నాయకులు కందిబండ. సత్యనారాయణ నర్రా.ఇంద్రశేఖర్ రెడ్డి, గడ్డం.లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

*కోదాడ, జూన్ 18, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం మార్చిలో జరిగిన పార్లమెంటు సమావేశల్లో గుట్టు



చప్పుడు కాకుండా పెన్షనర్ల చట్ట సవరణ బిల్లును ఆమోదించడం బాధాక రమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల హక్కులను, ప్రయోజనాలను కాలరాసేలా చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమన్నారు. వెంటనే పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా ఈనెల 23న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లూ రాంబాబు, కోదాడ కార్యదర్శి రఘువర ప్రసాద్, హనుమారెడ్డి,గడ్డ నరసయ్య, సత్తయ్య, రుక్మొద్దీన్, సాంబులు జాన్ షరీఫ్, చిగురుపాటి వరప్రసాద్,చంద్రశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*

అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ బాపూజీ అన్నారు. బుధవారం నడిగూడెం మండలం సిరిపురం గ్రామపంచాయతీకి చెందిన జపాల దేవకమ్మ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన పథకంలో 436 రూపాయిల ప్రీమియం చెల్లించింది. గత మే నెలలో దురదృష్టశాత్తు ఆమె హార్ట్ ఎటాక్ తో చనిపోయింది. మృతురాలి కుటుంబానికి 2,00, 000రూపాయల చెక్ ను నామిని (జంపాలా శ్రీరంగం)కు సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ బాపూజీ అందజేసినారు. ఈ యొక్క కార్యక్రమం లో ఎస్బిఐ సిరిపురం బ్యాంక్ మేనేజర్ దినేష్ కుమార్ ,నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సతీష్ ,విఓఎ రామయ్య,విడ్స్ క్లస్టర్ కోఆర్డినేటర్ నాగరాజు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నడిగూడెం కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ,ఉదయ్,కోటేశ్వరరావు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి సింగ్ పరిశీలించారు. పనులకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. కూలీలు సక్రమంగా పనులకు హాజరవుతున్నారా అనే విషయమై అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ పనులు చేస్తున్నారో పర్యవేక్షించారు. గ్రామాల్లో ఉపాధి పనులు వేగవంతం చేయాలని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనులు యుద్ధ ప్రాతిపదికపై పూర్తిగా వించాలన్నారు. మొక్కలు నాటాలని సూచించారు. సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలలో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## విరాళంగా బియ్యం అందజేత



*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గుడిపల్లి సీతయ్య మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు, జయ సీతా రామ ఫౌండేషన్ ప్రస్థాపక అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ 25 కేజీల బియ్యం, నూనె డబ్బా విరాళంగా మృతుని భార్య ఈశ్వరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుడిపల్లి వినోద్, నాయకులు గురవయ్య, తిరుమలేష్, దేవరంగుల రాము, పల్లపు నాగరాజు, శ్రీను, మురళి, రాజశేఖర్, శ్రీకాంత్, సందీప్, చరణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ కు తరలండి

*నడిగూడెం, జూన్ 18, ప్రభాతవార్త:*




పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు హైదరాబాదులో నేడు నిర్వహిస్తున్న సన్మాన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఏబిసిడి వర్గీకరణ సాధించడంతోపాటు రిజర్వేషన్ బిల్లు అమలుకు ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ సమస్యలతోపాటు ప్రజా సమస్యలపై కూడా పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎలమర్తి రాము, మండల అధ్యక్షుడు సైదులు మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోష, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు రావిస్నేహలత చౌదరి, మండల అధ్యక్షుడు నూక పొంగు గు రవయ్య, రాష్ట్ర నాయకులు వెంకన్న, సన్నీ, వంశీ, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పిల్లలను చేర్పించండి

*బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త*

:అంగన్వాడి కేంద్రంలో పిల్లల్ని చేర్పించాలని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ జిల్లా అధికారి ఎన్. నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని కొండమడుగు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మంచి పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటల ద్వారా చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు అన్ని రకాల అభివృద్ధి చేరుకుంటారని అన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లల భవిష్యత్తు చాలా బాగుంటుందని తెలిపారు. సిడిపిఓ శైలజ గత సంవత్సరం అంగన్వాడికి పంపిన పిల్లల నుండి వివరాలను సేకరించారు.



ఆయా కార్యక్రమాలు లు సూపర్వైజర్ కరుణ, అంగన్వాడీ టీచర్లు ఏ. శోభారాణి, రహీమున్నీసా బేగం ఎం. అనూష, ఉప్పల అమల, ఆయా పద్మ, గోపమ్మ, కే. విద్య తల్లులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త



## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

*భువనగిరి రూరల్ జూన్ 18 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు. బుధవారం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. రైతులు భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని రైతులు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తు చేసుకొని రిసిప్ట్ పొందాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి భూభారతి చట్టం తీసుకొచ్చిందని దీనిలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తాసిల్దార్ అంజిరెడ్డి, ఆర్ ఐ బలరాం, రైతులు పాల్గొన్నారు.

## వెల్మజాలలో వికసిత్ భారత్ రచ్చబండ

### మోడీ పాలనలో అభివృద్ధి పై విస్తృత ప్రచారం

*గుండాల జూన్ 18 ప్రభాతవార్త :*



నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పేర్కొన్నారు. వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం కింద గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మండల కో కన్వీనర్ చెర్లపల్లి కార్తిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించబడగా, ముఖ్య అతిథిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫకీర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, 11 ఏళ్లలో దేశాన్ని ఆర్థిక, సాంకేతిక, మౌలిక రంగాల్లో ముందుకు నడిపిన విధానాలను ప్రజలకు వివరించారు.370 ఆర్టికల్ రద్దు – జమ్మూకశ్మీర్‌లో పూర్తిస్థాయి రాజ్యాంగ వ్యవస్థ అమలు.త్రిపుల్ తలాక్ రద్దు – ముస్లిం మహిళలకు న్యాయం.,రామ మందిర నిర్మాణం చేపట్టి దేశ ప్రజలు దశాబ్దాల కల నెరవేర్చడం జరిగిందన్నారుకేంద్రం అభివృద్ధికి పునాది వేస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల ను అమలు చేయడం పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజల్లో విస్తృత అసంతృప్తి నెలకొనిందని అన్నారు.వెల్మజాలలో సాగునీటి కొరత, రోడ్డు సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ముఖ్యంగా వెల్మజాల నుంచి గుండాలకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదనీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తాము ఈ విషయాన్ని సంబంధిత శాఖలకు నివేదించి త్వరగా పరిష్కారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోబీజేపీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి శ్రీకాంత్ యాదవ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పరమేశ్వరి ,శక్తికేంద్ర ఇంచార్జ్ చుక్కల నవీన్మండల సీనియర్ నాయకులు నిమ్మల అవినాష్ రెడ్డి,సీనియర్ బీజేపీ నాయకుడు సంగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కారం చేసే వరకు సిపిఎం పోరాటం ఆపదు

*రామన్నపేట, జూన్ 18 ప్రభాతప్రభాతవార్త :*

కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించి, వంద పడకల ఆసుపత్రిగా మార్చి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆసుపత్రి ఎదుట 350 మందితో మహాధర్నా నిర్వహించి అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి కావలసిన ప్రజా వైద్యశాల నేడు శిథిలావస్థకు చేరి కనీస సౌకర్యాలు లేకుండా తిరోగమనం చెంది పేదలకు వైద్యం పెనుభారంగా మారుతుంది అన్నారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ ,కందుల హనుమంతు, కల్లూరి నాగేష్,జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్, గన్నబోయిన విజయభాస్కర్, గొరిగెసోములు,మీర్ ఖాజా అలీ, భావండలపల్లి బాలరాజు, ఆమనగంటి నాగేష్, బొడిగె రజిత, ఎండి రషీద్, గాదె నరేందర్,మైడి గణేష్,వేముల సైదులు, తోలుపునూరి శ్రీనివాస్, శాఖా



కార్యదర్శులు మణికంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ పులిబిక్షం శానగొండ వెంకటేశ్వర్లు కోనూరు మల్లేశం అంబటి మల్లారెడ్డి గన్నెబోయిన శ్రీనివాస్, గుండాల ప్రసాద్,గోగు లింగస్వామి, పావిరాల మత్స్యగిరి, గంగాదేవి మల్లేశం, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రామచంద్రం,,మెట్టు శ్రవణ్ కుమార్,పుట్టల ఉదయ్ కుమార్, గటపాక శ్రీకృష్ణ,నరేష్, సంపతు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తో సొంత ఇంటి కల

*బొమ్మలరామారం జులై 18 ప్రభాతవార్త :*



పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కల నెరవేరిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు బుధవారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే పేదల పక్షమని సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమైందని ఆయన అన్నారు 10 ఏళ్ల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పండుగ జరుగుతుందని ఆయన అన్నారు.మండలం లోని మేడిపల్లి గ్రామంలో ఎస్సి కమ్యూనిటీహాల్ సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన సల్లూరి మాధవి రామచంద్రయ్య గారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ కుమార్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల నాయక్ మహిళ అధ్యక్షురాలు ధీరావత్ సునీత సీనియర్ నాయకులు మోకు మధుసూదన్ రెడ్డి చీర సత్యనారాయణ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

*భువనగిరి ,జూన్ 18 ప్రభాతవార్త*

:ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం హ.నుమంతరావుకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లాఅధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతురుణమాఫీ అమలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వంచేస్తున్న అవకతవకలను జిల్లా కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు..కార్యక్రమంలోపడమటి జగన్ మోహన్ రెడ్డిరాష్ట్ర కిసాన్



మోర్చా ప్రధాన కార్యదర్శిచందామహేందర్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శివంగేటివిజయ్ భాస్కర్ రెడ్డి, ఏలే చంద్ర శేఖర్,పన్నంచంద్రశేఖర్,వైజయంతి, ఉమ శంకర్ రావు, రత్నపురంబలరాం, పట్టణ అధ్యక్షు లు డిఎన్ఎల్ గౌడ్,పట్నంకపిల్, దయ్యాలు కుమార్, నర్సింహారావుమెడికోటేష్, వాసం నర్సింగ్, రాళ్లబండి కృష్ణచారి,ఉదుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## అనంతరం ప్రాథమిక పాఠశాలలో పారిశుద్ధ పనులు

*తిరుమలగిరి జూన్18 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం ఎనిమిదో వార్డులో సోమవారం నాడు వంద రోజుల ప్రణాళికలో భాగంగా 8 వ వార్డు అనంతారంలో పాఠశాల పక్కన ఉన్న మోరీలను బుధవారం వాడు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్లు సైదులు, శోభ, వార్డు ఆఫీసర్లు సోమయ్య, శ్రీను, నికిత, మన్సూర్, వార్డు ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.






## రాజీవ్ నగర్ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణి



*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనిరాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ రాలు కందుకూరి అనసూర్య మనవడు పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల లోని విద్యార్థిని, విద్యార్థులకు నోటి పుస్తకాలు పెన్సిల్స్ పండ్లును మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయలు బట్టు మధు లు పంపిణి చేశారు , ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి పల్లి శ్రీ నయ్య నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## నేరేడుచర్లలోఒకటవ వార్డులో 100 ప్రణాళిక



*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో 17వ రోజు బుధవారం వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వార్డులో తడి చెత్త – పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేశారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాల వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపుల ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ టెస్టులు చేశారు, మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన నూరు రోజుల ప్రణాళిక కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సు లు



*నేరేడుచర్ల జూన్ 18 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను త్వరితగతిన సులభతరంగా పరిష్కరించేందుకు చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు నేరేడుచర్ల మండలంలో నేటితో ముగిశాయి, ఈనెల 3 నుండి నేటి వరకుప్రతి రెవెన్యూ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు, ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒకరోజు రెవెన్యూ సదస్సు నిర్వహించి ఆ రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతుల వద్ద భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు, తాహసిల్దార్ సురగి సైదులు రెవెన్యూ సదస్సుల పై రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మోనిక, భూభారతి ఆపరేటర్ గణేష్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మకు కాంగ్రెస్ నేతల నివాళి

*హాలియా ప్రభాతవార్త:* పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నామిని సుధాకర్ తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది బుధవారంే ఎల్లమ్మకు దశదిన కర్మ నిర్వహించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,కుందూరు వెంకటరెడ్డి, కాకు నూరు నారాయణ గౌడ్లు ఆమెచిత్రపటానికి వారు పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటశ్రీనివాస్, కుందూరు రాజేందర్ రెడ్డి, కుకడాల ఆంజనేయులు, రమణారెడ్డి జూపల్లి శ్రీనివాస్ సజ్జల రఘుపతి రెడ్డి నర్సిరెడ్డి ఉడుతూరి కోటిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

### .. డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి

*చింతపల్లి జూన్ 18ప్రభాత వార్త :*

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి వారి ప్రగతికి బాటలు వేస్తుందని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు .మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా సంఘాల సమైక్య గ్రామ సంఘాల నూతన పాలకవర్గం శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడారు.ప్రతి నిరుపేద మహిళ మహిళా సంఘంలో ఉండే విధంగా చూడాలన్నారు.ప్రభుత్వం మహిళా సంఘాలకు చాలా పెద్దపీఠ వేస్తుందని, మహిళలు సైతం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా అందే రుణాలన్నీ కూడా తిరిగి సక్రమంగా చెల్లించాలన్నారు.గ్రామాలలో ఉన్న మహిళా సంఘాలు సంఘటితంగా ఏర్పడి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గ్రామాలలో పారిశుధ్య పరిరక్షణ కోసం ఇంకుడు గుంతలు,మరుగుదొడ్ల నిర్మాణం కోసం సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు.





కార్యాలయాల్లో నిర్వహిస్తున్న సమావేశాలకు ప్రతి ఒక్కరు విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు. సమావేశాలకు హాజరైనప్పుడే ప్రభుత్వ పథకాలు గ్రామాల సమస్యలు పట్ల అవగాహ!!న పెరుగుతుందన్న విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు. మహిళా వికలాంగులకు వ్యాపారం చేసుకోవడానికి రెడ్డీస్ ల్యాబ్స్ సంస్థ 25వేల రూపాయల వరకు పెట్టుబడి అందిస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా నిరుపేద మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యమని, రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ మహిళలకు ఆర్థిక, సామాజిక ఉన్నతికి ఈ రుణాలు దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని, ఈ అవకాశాన్ని మహిళలు సరైన రీతిలో ఉపయోగించుకోవాలని శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. వ్యాపారం చేయాలని అభిలాష కలిగిన సంఘాల సభ్యులు ఈనెల 20వ తేదీన దేవరకొండలో జరగనున్న సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిక్షణా కార్యక్రమంలో పదాధికారులకు రుణాల పంపిణీ, నిర్వహణ, సంఘాల బలోపేతంపై వివరణాత్మక సమాచారం అందించారు. ఈ కార్యక్రమం మహిళల్లో స్వావలంబన భావాన్ని పెంపొందించే దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఏపిఎం విజయలక్షి ్మ, సీఆర్పీలు గుండ్లపల్లి పూలమ్మ, ఏ. వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలు చేసి వదిలేశారు

*తుర్కపల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

ఉత్సవ విగ్రహాలుగా వెక్కిరిస్తున్న అభివృద్ధి పనులుచాలెంజిగా తీసుకొని పూర్తి చేయనున్న రేవంత్ సర్కార్వాసాల మర్రి గ్రామ ప్రజల చిరకాల వాంఛ నేటి మంత్రి రాకతో నెరవేరనున్న







కసాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఆనాటి సీఎం కేసీఆర్ శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలు. నేడు ఉత్సవ విగ్రహాలుగా వెక్కిరిస్తున్నాయి .ఇది ఎక్కడో కాదు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామం యాదాద్రి పుణ్యక్షేత్రం సమీపంలో ఉన్న ఈ గ్రామాన్ని గత ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ఆశయంతో ఆనాడు దత్తత తీసుకున్నారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో అనేక అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీనికి అన్నిటికీ ప్రధాన కారణం నిధులు లేవని అధికార యంత్రాంగం స్పష్టంగా వెలుబుస్తున్నారు. ఇదిలా ఉంటే సీఎం స్థాయిలో దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామం రాష్ట్రస్థాయిలోనే ఇతర గ్రామాలను ఆదర్శంగా నిలుస్తుందని కన్న కలలు అడియాశలుగా మిగిలిపోయాయి. కనీసం దత్తత గ్రామంలో ఏ ఒక్క లబ్ధిదారునికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవు. వాసాలమర్రి గ్రామంలో రాష్ట్రస్థాయిలో కేసీఆర్ పర్యటనతో ఒక గుర్తింపు వచ్చినప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో నిలిచింది. వాసాలమర్రి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ సీఎం హోదాలో వేసిన శంకుస్థాపనలు ఉన్న శిలాఫలకాలకు పరిమితమైనాయి. ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి మండల పర్యటనలో భాగంగా వాసాలమర్రి గ్రామ పరిస్థితిని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని గుడిసెలేని గ్రామంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా నేడు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తూ పట్టాల పంపిణీ కార్యక్రమానికి సాక్షాత్తు ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తుండడంతో అక్కడి ప్రజల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా తీరని ఉన్నాయని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

*హాలియా ప్రభాతవార్త జూన్ 18*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి నేటికీ కూడా రేషన్ కార్డు లు పెన్షన్లు మహిళా భృతి అందించడంలో ప్రభుత్వం విఫలమైనదని తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అధికార దాహంతో అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో పూర్తిగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు కేంద్రంలో నరేంద్ర మోడీ సంవత్స రానికి రెండు కోట్ల ఉద్యోగాలు కనిపిస్తానని అక్రమ సంపాదనాన్ని వెలికి తీసి ప్రతి కుటుం బానికి 15 లక్షల ఇస్తానని మాయమాటలతో మూడోసారి అందలమెక్కి ప్రభుత్వ రంగ సంస్థలలో పూర్తిగా ప్రైవేట్పరం చేస్తూ కార్మిక చట్టాల సవరణతో కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ సంస్థలకు పంచి పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. హాలియాలో 48 సర్వే నెంబర్లు పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ళ మంజూరు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నారి ఐలయ్య చినపాక లక్షీ ్మనారాయణ కొండేటి

# సమయపాలన పాటించని పశు వైద్య కేంద్రం కొప్పోల్





సిబ్బంది అధికారులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదు

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 18 నల్గొండ** జిల్లా కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో బుధవారం రోజున ప్రభాత వార్త రిపోర్టర్ పరిశీలన కోసం వెళ్లగా ఉదయం 12 గంటలైనా తెరవని ప్రాథమిక పశువైద్య కేంద్రం ఇష్ట అనుసారంగా సమయపాలన పాటించని డాక్టర్, కాంపౌండ్ అంతా వాళ్ళ ఇష్టం,నోరులేని మూగజీవాలకు వైద్యం చేయవలసిన వైద్యులు ఉదయ సమయములో అందుబాటులో సమయానికి రాకపోవడంతో జబ్బు పడిన పశువులకు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడ్డ రైతులు,ప్రతిరోజు ఇలాగే సమయపాలన పాటించరాని గత కొన్ని రోజుల నుండి డాక్టర్ హాస్పటల్ రావడం లేదని రైతులుతెలియజేస్తున్నారు ఈ వైద్యశాలలో ఇద్దరు సిబ్బంది ఉండగా ఒక్కరు కూడా అటెండ్ కాలేదని ఎప్పుడైనారైతుల ఇంటి వద్దకు వెళ్లి వైద్యం చేసినట్లయితే చెయ్యి తడపనిదే వైద్యం చేయరని గ్రామస్తులు తెలుపుతున్నారు ప్రస్తుత సీజన్లో తొలకరి వర్షాలు కురుస్తున్న క్రమంలో పశువులు ఇప్పుడు ములకెత్తిన పచ్చి గడ్డి మేసినట్లైతే పశువులు జబ్బున పడే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఇలాంటి టైం లో వైద్యులు హాస్పటల్ కు రాకపోవడంతో మూగజీవాలు ఇబ్బంది పడుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. డాక్టర్ ఉన్నా కూడా మందులు లేవంటూ బయట నుండి మందులు కొనుగోలు చేసుకోవాలని బయటికి రాస్తున్నారని మందులు కొనుక్కోలేక బీద రైతులు ఇబ్బంది పడుతున్నారుప్రభుత్వం కూడా మందులు అందుబాటులో ఉంచి మూగ జీవాలను ఆదుకోవాలని రైతులు తెలుపుచున్నారు ఇకనైనా ప్రతిరోజు అందుబాటులో ఉండేలాగా జిల్లా అధికారులు చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

# పెద్దకాపర్తి ఎంపీటీసీ స్థానాన్ని రెండుకు పెంచాలని

## ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



*చిట్యాల రూరల్, జూన్ 18, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలకు కలిపి ఉన్న ఎంపీటీసీ (మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం) స్థానాన్ని రెండుకు పెంచాలని కోరుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం పలువురు నాయకులతో కలిసి బుధవారం ఎంపీడీవో ఎస్.పీ. జయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. వారి వివరాల ప్రకారం.. పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో కలిపి సుమారు 7,500 మంది జనాభా ఉండగా, ఓటర్ల సంఖ్య 4,400కు పైగా ఉంది. ఈ పరిమాణానికి ఒక్క ఎంపీటీసీ స్థానం సరిపోదని, సమర్థవంతమైన ప్రజాప్రతినిధిత్వం కోసం పెద్దకాపర్తి ఎంపీటీసీ స్థానాన్ని రెండుగా విభజించి పెంచాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. పెరిగిన జనాభా నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువగా పాలనా సేవలు అందించాలంటే ఎంపీటీసీ స్థానం విభజన అత్యవసరమని వారు పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేందుకు ప్రజలకు ప్రత్యక్ష ప్రాతినిధ్యం కలిగేలా మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీడీవో ఎస్.పీ. జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల అభ్యర్థనను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపడతామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాచమల్ల జానయ్య, అద్దెల లింగారెడ్డి, సాగర్ల నాగరాజు, దొడ్డి ముత్తయ్య, ఆవుల సుందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్18*



నకిరేకల్ పట్టణంలోని అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక డబ్బును వసూలు చేస్తూ అధిక ఫీజు లతో వారిని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య, వంటి కార్పొరేట్ విద్యా సంస్థల పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న గదులను ఎం ఈ ఓ సహకారంతో సీజ్ చేయించిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు అల్లి అంజన్ యాదవ్, తెలంగాణ స్టూడెంట్స్ యూనిట్ నాయకులు జిల్లా సంపత్ కుమార్, విద్యార్థి నాయకులు ఈసందర్భంగా తెలంగాణలోని కార్పొరేట్,విద్యాసంస్థలను మరియు విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రతి ఒక్క ప్రైవేటు విద్యాసంస్థను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి వారి యొక్క పర్మిషన్ రద్దుచేసి తెలంగాణలో కార్పొరేట్ విద్యాసంస్థలను తరిమికొట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఏకుల గణేష్, శ్రవణ్, భరత్, టి ఎస్ యు నాయకులు శివ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రోడ్లు మరమ్మతులు చేయాలని

## బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి

**కట్టంగూర్, జూన్ 18, ప్రభాతవార్త** కట్టంగూర్ మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని కోరుతూ భారతీయ జనత యువమోర్చా మండల కమిటీ అధ్యక్షులు బత్తిని నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞానప్రకాష్ రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. రానున్న వర్షకాలం దృష్ట్యా అస్తవ్యస్తంగా మారిన రోడ్లను, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి నుండి తూర్పుబావిగూడెం గ్రామానికి గత కొన్ని సంవత్స రాలుగా సరైన రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, జాతీయ రహదారి నుండి యరసానిగూడెం గ్రామానికి కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా కట్టంగూర్ నుండి పరడ రోడ్డు వర్షాకాలం వస్తే బాట సరిగా లేక గ్రామ ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చెర్వుఅన్నారం గ్రామం నుండి తోట్ల వారిగూడెం, అక్కలాయిగూడెం మీదుగా కురుమర్తి కట్టంగూర్ రోడ్డుకు బి.టి. రోడ్డు చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి చెర్వుఅన్నారం రోడ్ దగ్గర చీకట్లో వచ్చిన ప్రజలు అక్కడ ఆటోల కోసం ఉండడానికి వెలుతురు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ లైట్స్ ఏర్పాటు చేయ్యాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా యువ మోర్చ మండల శాఖ అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీలం నాగరాజు, గున్నాల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్, బీజేవైఎం మండల నాయకులు చొక్కల్లా చరణ్, కడింగు శ్రవణ్, కొరివి నాగరాజు, చందు, పులకరం గోపి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతోంది

జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లుకెందర్ రెడ్డి



**చిట్యాల రూరల్, జూన్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందన్న నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లిస్తున్నారని పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లుకెందర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి తల్లిదండ్రులను కలసి, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలు, విద్యా ప్రమాణాలను వివరించడంతో ఈ ఏడాది అడ్మిషన్లు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామితో పాటు మరో ఇద్దరు తల్లిదండ్రులు తమ కుమార్తెలకు పాఠశాలలో అడ్మిషన్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాటా ్లడుతూ ఇంతకుముందు ప్రైవేట్ పాఠశాలలో వేల రూపాయలు ఖర్చు చేస్తూ చదివించామని తెలిపారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెడతామని ఉపాధ్యాయులు హామీ ఇవ్వడంతో మాకు భరోసా కలిగింది అని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యా యులు అంకితభావంతో పనిచేస్తున్నారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, తల్లిదండ్రులు ఆనగంటి సైదులు, గుండెపూరి లింగస్వామి, గుండెబోయిన నర్సింహా, నీలకంఠం విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేతేపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల సతీష్

*ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 18*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఉప్పల సతీష్. సీసీఎస్ నలగొండ నుండి కేతేపల్లికి బదిలీ అయ్యారు, బుధవారం నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ దేవ సహాయం హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్లు, అనిల్ రెడ్డి, రైటర్ జనార్ధన్, పోలీస్ ఉమెన్స్ మహిళా కానిస్టేబుల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు, నూతన సబ్ ఇన్స్పెక్టర్ ను శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# రెండవ ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలి

*చిట్యాల, జూన్ 18, ప్రభాతవార్త*



మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో 7500 పైగా జనాభా, 4400 ఓటర్లకు పైగా ఉన్నందున రెండవ ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో జయలక్షి ్మ కి పెద్ద కాపర్తి గ్రామ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను త్వరితగతినంగా ప్రజలకు అందజేయడం కోసం రెండవ ఎంపిటిసి స్థానానికి కేటాయించాలని వినతి ద్వారా కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోసమే రైతు భరోసా

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నల్గొండ టౌన్ జూన్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అబద్దాలతో పాలన సాగిస్తుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని, ఎన్నికల్లో రైతు భరోసా 15 వేలు ఇస్తా అని చెప్పి మోసం చేసిందనికానీ కెసిఆర్ ఏ హామీ లేకుండనే ఎకరానికి 12 వేల రైతుబందు ఇచ్చారని అన్నారు. కానీ రేవంత్ సర్కార్ రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తూఅధికారంలోకి రాగానే కెసిఆర్ జమ చేసిన డబ్బులను కూడా రైతులకు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు కమిషన్లు తీసుకుని బిల్లులు ఇచ్చారని ఆరోపించారు. ఇపుడు ఎన్నికలు వస్తున్నాయని రైతు భరోసా ఇస్తామనిఒక్కో రైతుకు కాంగ్రెస్ సర్కార్ 30 వేలు బాకీ పడ్డదని కుప్పలు కుప్పలుగా అప్పులు తెస్తూ కమిషన్ల కోసం బిల్లులు చెల్లెస్తున్నారని అన్నారు ఒక్క ఉమ్మడి జిల్లా రైతులకే యాసంగిలో 800 కోట్లు బాకీ పడ్డారని, జిల్లాకు చెందిన ఇద్దరు చేతగాని మంత్రులుగా మిగిలిపోయారనిజిల్లాకు ఏమి చేయలేక పోతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో చేస్తున్న విచారణ అంతా బుటకమని దీనిపైన ఘోష్ కమిషన్ అడిగిన క్యాబినెట్ మినిస్ట్స్ కూడా సర్కార్ ఇవ్వలేక పోయిందనిఅంటే ఇందులో ఏమి లేదని స్పష్టం అవుతుందని అన్నారు. ఈ ఫార్ములా కేసులోను జరిగిన తప్పేమి లేదనికానీ కక్ష య్ సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, కేటీఆర్ కు పదే పదే విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడన్ని ఖండిస్తున్నమన్నారు. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి ని మల్లించేందుకే కేసులు, నోటీసులు చేస్తూకేటీఆర్ మీదనే 14 అక్రమ కేసులు పెట్టారని అన్నారు. ఫోన్ టాపింగ్ అనేది కాంగ్రెస్ నేతలు ఎలా నిర్ధారణ చేస్తారని? ఎన్ని కేసులు పెట్టినా... బిఆర్ఎస్ భయపడబోదని ప్రజల్లో ఉండి ప్రభుత్వంపై పోరాట చేస్తామని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసమే రైతు భరోసా ఇస్తున్నారని ఇన్నాళ్లు ఎన్నికలు పెట్టకుండా స్థానిక సంస్థలనూ నిర్వీర్యం చేశారనిబీసీ రిజర్వేషన్ లేకుండానే ఎన్నికలకు ఎలా వెళ్తారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు నిర్వహించాలని గత సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, స్థానిక కాంట్రాక్టర్లకు తక్షణమే బిల్లులు చెల్లించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్నా యాసంగి రైతు భరోసా ఇప్పించే బాధ్యత జిల్లా మంత్రులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాకు కాంగ్రెస్ మంత్రులు చేసిందేమి లేదనిజిల్లా లోని ఎమ్మెల్యే లకు దొరికింది దోచుకోవడమే సరి పోతుందని కబ్జాలు, ఆక్రమణలకే వీరు పెద్ద పీట వేస్తున్నారని కమిషన్లు వచ్చే పనులనూ పట్టుకుని సీఎం చుట్టూ తిరుగెందుకు ఎమ్మెల్యే లకు సమయం సరిపోతలేదనిస్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ దంకా మొగిస్తదని ధీమా వ్యక్తం చేశారు.

# నల్గొండలో ఆహార పరిరక్షణ విభాగం ప్రత్యేక తనిఖీ డ్రైవ్

***నల్గొండ టౌన్ జూన్ 18, ప్రభాతవార్త:***

ఆహార పరిరక్షణ మరియు ప్రమాణాల ప్రాముఖ్య తను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో, యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు నల్గొండ ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ (లీశి కార్యాలయం నుండి బైపాస్ వరకు) మార్గంలో ఉన్న 13 ఆహార వ్యాపార స్థావరాలపై టీ పొడి మరియు పాల నాణ్యత ప్రమాణాలను నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ స్టాల్స్, కాఫీ షాపులు వంటి ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించబడ్డాయి. డ్రైవ్‌లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ (నీలీజూ) మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించి తక్షణ పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ఎన్. శివ శంకర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, శాంపుల్ అసిస్టెంట్రమేష్, సిబ్బందిఏ. మహేశ్ లు ఈ డ్రైవ్‌లో రాఘవేంద్ర భవన్, ప్రసాద్ ఉడిపి హోటల్, నందిని కిచెన్, రాజస్థాన్ టీ స్టాల్, చార్మినార్ కేఫ్, బెల్లం టీ, టీ టైమ్, అఫీజ్ పాన్



షాప్, జాగరి అడ్డా సహా పలువురు రోడ్డు పక్కన ఉన్న చిన్న చిన్న టీ స్టాళ్లను పరిశీలించారు. వాటిలో నుండి సేకరించిన టీ పొడి మరియు పాల నమూనాలను మొబైల్ ల్యాబ్‌లోనే వెంటనే పరీక్షించారు. తనిఖీల్లోటీ పౌడర్‌కు ఫిల్టర్ పేపర్ స్పాట్ టెస్ట్ నిర్వహించగా, కొన్ని నమూనాల్లో ఆహార పరిరక్షణ ప్రమాణాల లోపాలు ఉన్నట్లు గుర్తించబడింది. వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని వ్యాపారస్థుల సమక్షంలో ధ్వంసం చేయించ బడ్డాయి. దీనిపై సంబంధిత వ్యాపార స్థులను విచారించగా అవగాహనా లోపంతో వాడుతున్నట్లు గుర్తించి వారికీ నోటీసులు జారీ చేసి, కల్తీ పదార్థాల వాడకంపై అవగాహన కల్పించబడింది. ఆహార పరిరక్షణ ప్రమాణాలను నిరక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదం ఉన్నదని అధికారులు హెచ్చరించారు. దీర్ఘకాలిక వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు దారి తీయవచ్చని ప్రజలకు వివరించారు. పాలను మిల్కోస్కాన్ పరికరంతో పరీక్షించగా, కొన్ని నమూనాలు సబ్‌స్టాండర్డ్‌గా (నాణ్యత ప్రమాణాలకు లోపంగా) ఉన్నట్లు తేలింది. వాటినీ వెంటనే వినియోగం నుండి తొలగించి ధ్వంసం చేయించడంతో పాటు, బాధ్యులకు సూచనలు మరియు నోటీసులు అందించబడ్డాయి. జిల్లా ఆహార పరిరక్షణ విభాగం, కల్తీ ఆహార పదార్థాలు ప్రజా ఆరోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉండటంతో, వ్యాపారులు నిబంధనలు పాటించాలని అవగాహనా కల్పించారు. ప్రజలు కూడా అనుమానాస్పదమైన ఆహార ఉత్పత్తులపై జిల్లా ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆహార పరిరక్షణను బలోపేతం చేయడం కోసం జిల్లాలో ఈ తరహా డ్రైవ్‌లు కొనసాగుతాయని యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి తెలిపారు.

# నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**దేవరకొండ, జూన్18, ప్రభాతవార్త:** నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు గురించి ఎస్సై ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్ హెచ్ ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఎల్లప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో సిసిటీవిలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసు కోవాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పిడిఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాద ్పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలిపారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన వైజాగ్ కాలనీ సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ జీవనోపాధి కొరకు వచ్చిన ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నిత్యం సుదూర ప్రాంతాల నుండి అనేక సందర్శకులు ఇక్కడికి వస్తుంటారని ఇటీవల కొంత మంది వ్యక్తులు ఇక్కడ నీటి యొక్క లోతు అంచనా వేయలేక ఈతరాక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బోట్లు నడిపే నిర్వహుకులు పరిసర ప్రాంతాలలో గజ



ఈతగాళ్ళు, లైఫ్ జాకెట్స్ లాంటి తగిన ప్రమాణాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా మద్యం సేవించి ఒక ప్రాంత నుంచి వేరొక ప్రాంతానికి బోట్లలో ప్రయాణిస్తే అక్కడే నిరాకరించాలని, సెక్యూరిటీ సిబ్బంది లాంటి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇక్కడికి వచ్చే సందర్శకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏఎస్పి మోనిక, ఆర్డీవో రమణా రెడ్డి, డిండి సిఐ బీసన్న, ఎస్బి సీఐ రాము, ఎమ్మార్వో ఉమాదేవి, ఎస్ఐ కొటేష్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## నల్లగొండ వార్త

### నల్గొండ జిల్లా యువజన క్రీడల అధికారిగా మహమ్మద్ అక్బర్ అలీ ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ

**నల్గొండ కలెక్టరేట్ జూన్ 18, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా యువజన మరియు క్రీడలు అధికారిగా మహమ్మద్ అక్బర్ అలీ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను క్రీడల్లో అగ్రగామిగా నిలబెట్టడానికి అన్ని క్రీడా వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు.



### ఎస్ఆర్ కళాశాల విద్యార్థిని ప్రియాంకకు డీఎస్పీ అభినందన

విద్యార్థులు కష్టంతో కాదు.. ఇష్టంతో చదువాలి : డీఎస్పీ శివరాంరెడ్డి



**నల్లగొండ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో నల్లగొండ ఎస్ ఆర్ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థిని బచ్చు ప్రియాంక ఆలిండియా స్థాయిలో 100వ ర్యాంకు సాధించగా బుధవారం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, కళాశాల జోనల్ ఇన్‌చార్జి దోనాల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. అలాగే కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కు సూచనలు చేశారు చదువుకునే సమయంలో ఒత్తిడికి గురి కావొద్దని సూచించారు. ప్రతి సబ్జెక్టును అవగాహన చేసుకొని ప్రిపేర్ అవ్వాలని, భట్టీ విధానానికి స్వస్తి పలుకాలని చెప్పారు. ఆహ్లాకరమైన వాతావరణంలో విద్యనభ్యసించినప్పుడే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. అనంతరం డీఎస్పీ శివరాంరెడ్డి ప్రియాంక కు రూ. 10,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ ఐ సైదాబాబు, కళాశాల అసిస్టెంట్ జోనల్ సతీశ్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మనోజ్ రెడ్డి, డీన్ కిశోర్ బాబు, ఏఓ సరితారెడ్డి, అధ్యాపకులు వర్ధన్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్, శోభ తదితరులున్నారు.

### పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

**జూన్ 18 ప్రభాతవార్త తిప్పర్తి** ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇల్లు లేని ప్రతి నిరుపేదలందరికీ ఇండ్ల పట్టాలు అందిస్తామని తిప్పర్తి మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావులు అన్నారు బుధవారం . ఇండ్లూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సెక్రెటరీ రాము తో కలిసి58 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మండల అభివృద్ధి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని అన్నారు ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి మంత్రి సహకారంతో గ్రామస్తులకు ఇప్పించే బాధ్యత నాదే అని గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరం వెంకన్న. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏపూరి ఆనంద్. బస్కు చంటి. ఏపూరి రవి. ఏపూరి నాగరాజ్. మార్పాక సైదులు. భాస్కరు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ దందాతో సంబంధం ఉన్న కానిస్టేబుళ్ల పై బదిలీ వేటు

**కోదాడ, జూన్ 18, ప్రభాతవార్త:**

చట్టాన్ని కాపాడుతూ అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపాల్సిన పోలీస్ విభాగం వారే అక్రమ దందాలకు సహకరిస్తూ పోలీసు ప్రతిష్టను దిగజారుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ అక్రమ వ్యాపారాలతో సంబంధం ఉన్న ఏడుగురు కానిస్టేబుల్ లను బదిలీ చేసి పోలీసులకు హెచ్చరికలను జారీ చేశారు .ప్రభుత్వం అక్రమ ఇసుక దందాపై అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది.. ఎక్కడ అక్రమ ఇసుక రవాణా జరిగిన ఉపేక్షి ంచకుండా కేసులు నమోదు చేస్తుంది. సహజ సిద్ధమైన ప్రకృతిని అక్రమంగా వినియోగించుకుంటున్న వారిపై ఉక్కు పాదం మోపుతుంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో పకడ్బందీగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నప్పటికీ కొంతమంది అధికారుల నిరక్ష ్యంల కారణంగా అప్రతిష్టను మూటకట్టుకోవాల్సి వస్తుంది. అధికారులు డబ్బులకు ఆశపడి చేస్తున్న పనులతో చెడ్డ పేరును మూట కట్టుకోవాల్సిన పరిస్థితి. ఆంధ్ర రాష్ట్రం నుండి అక్రమంగా ఇసుక ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడలో ప్రవేశిస్తుంది. అధికారులు అండ ఉండడంతోటే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని తెలుస్తుంది. ఇసుక దందాలో చేతివాటం ప్రదర్శించిన కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు కానిస్టేబులు, చిలుకూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక కానిస్టేబులను మంగళవారం బదిలీ చేశారు. సిబ్బంది ఇసుక దందాలో చేతివాటం ప్రదర్శించినట్లు జిల్లా ఎస్పీకి సమాచారం అందడంతో రహస్యంగా విచారణ జరిపారు. విచారణలో చేతివాటం నిజమని తేలడంతో ఏడుగురుపై ఎస్పీ బదిలీ వేటు వేశారు.

# సొంత ప్రభుత్వ కార్యాలయాల భవనాలను వెంటనే నిర్మించాలి

**మోటకొండూర్ జూన్ 18 ప్రభాతవార్త**

2016 లో నూతనంగా ఏర్పడిన మోటకొండూర్ మండల కేంద్రానికి నేటికీ సొంత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించ లేకపోవడం విచారకరమని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల పార్టీ 4వ మహాసభ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆలేటి బాల్ రాజు అధ్యక్షతన నిర్వహించారు ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రేగు సిద్దయ్య ఆవిష్కరించారు. ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు అందర్నీ అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో గోద శ్రీరాములు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలే ఎజెండగా తీసుకొని



రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర సిపిఐ పార్టీకే ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ బునాదిగాని కాలువకు మంజూరైన నిధులతో వెంటనే పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని, స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ అన్ని గ్రామాలలో సర్పంచులు, ఎంపిటిసి లుగా పోటీ చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభ్నుత్వ ఆపరేషన్ కాగార్ పేరుతో వందలాది మంది నక్సలైట్లను హత్య చేస్తుందని ఆయన ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ కాగార్ ను నిలిపివేసి నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్,ముస్కు పెంటారెడ్డి, మంచాల రాదమ్మ,ఎండీ ఇమ్రాన్, రైతు సంఘం జిల్లా నాయకులు జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజా హేమలత, అన్నేమైన వెంకటేష్, ప్రజానాట్యమండలి కళాకారులు పోతు ప్రవీణ్, రేణుక మండల కార్యవర్గ సభ్యులు పశుల నరసింహ, బోళ్ల శ్రీను, పల్లె వెంకన్న, బీరకాయల మల్లేష్, ఏనుగు వెంకట్ రెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు జీవిలకపల్లి పాండు, బోలగాని అశోక్, జీవీలకలపల్లి గణేష్, బీరకాయల మధు, గొట్టిపాముల సునీల్ కుమార్ ఎండి హాజీ మస్తాన్, రేగు పాండు, బీరకాయల పోచయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హోమములు, సహస్రనామ అర్చనలు

**మేళ్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి



దేవాలయంలో బుధవారం సందర్భంగా శ్రీలక్ష్మిగణపతి హోమములు, అభిషేకములు, మంగళ హారతులు, విశేష అర్చనలు,పూజలు వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా సహ స్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు,చెట్లూరి వాసు దేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్ కుమారాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అజీజ్ ఆల్ ఇండియా బైక్ రైడ్ చేయడం గొప్ప సాహసం



**దేవరకొండ, జూన్ 18, ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన అజీజ్ భారతదేశం అంతటా బైక్ పై ప్రయాణించి 27,000 కిలోమీటర్లు పూర్తి చేసుకొని తిరిగి క్షేమంగా వచ్చిన సందర్భంగా బుధవారం సంతోషిమాత కాలనీలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పొట్ట మధు ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మధు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు మరెన్నో సాధిస్తూ ముందుకు సాగిపోవాలని, కొంతమంది మాత్రమే ఇలాంటి గొప్ప సాహసం చేయడానికి ఆసక్తి చూపుతారని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల అందాలను చూడడానికి విభిన్న సంస్కృతులను అనుభవించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. అజీజ్ బైక్ పై వెళ్లే మార్గాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేసుకొని ప్రయాణం చేసి విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి రావడం సంతోషమని ఇది మరుపురాని అనుభవం అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆంజనేయులు, పొట్ట నాగరాజు, పొట్ట బిక్షపతి, నాగిళ్ల సంతోష్ కుమార్, అంకురి సంతోష్, జిల్లా వెంకటేష్, కంచర్ల శివ, పొట్ట రాకేష్, పొట్ట వినయ్, శంకర్ తదితరులు ఉన్నారు.

## లిఫ్ట్ లపై ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి

**మునగాల జూన్ 18 ప్రభాతవార్త**

మునగాల మండల కేంద్రంలో లిఫ్టులపై ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లు చోరీ గురై నెలలు గడుస్తున్నప్పటికీ రికవరీ కాకపోగా కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంలో పాలకులు అధికారులు విఫలమవుతున్నారన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న సమయంలో ట్రాన్స్ఫార్మర్ లేక లిస్టు నడిచే పరిస్థితి లేదన్నారు. సాగర్ నీరు విడుదల చేసే లోపు లిఫ్ట్ లపై ట్రాన్స్ఫార్మర్లు నూతనంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మరమ్మత్తులు చేసినటువంటి ట్రాన్స్ఫార్మర్లు లిఫ్టులు నడిచే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు రైతులకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం



**కోదాడ, జూన్ 18, ప్రభాతవార్త:**

పట్టణంలోని మున్సిపాలిటీ పక్కన గల మండపం ఏరియా బడ్డీ కోట్లను తొలగించాలంటూ పేద, చిరు వ్యాపారులను మున్సిపాలిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బడ్డీ కొట్ల దుకాణదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయీమ్, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్యలు అన్నారు. బుధవారం మండపం ఏరియాలోని చిరు వ్యాపారులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు బడ్డీ కోట్ల ను వేసుకొని మున్సిపాలిటీకి పన్నులు కడుతూ, ఉపాధి పొందుతున్నారని గతంలో అనేకమంది స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన దురాక్రమణ కాకుండా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. డబ్బా కొట్లను తొలగించి పేదల పొట్ట కొట్ట వద్దన్నారు. మున్సిపాలిటీ అధికారులు పేద చిరు వ్యాపారులను వేధించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కర్ల సుందర్ బాబు, షేక్ దస్తగిరి, రాజు, సైదులు, సింహాచలం, రావుఫ్, సైదులు, మోలానా, మహమ్మద్, అబ్దుల్ రహీం,కృష్ణకుమారి,రాంబాబు,హుస్సేన్ బి, దస్తగిరి, గోపాలకృష్ణ, రాజు, నరహరి, ముస్తఫా, ఆరిఫ్,లక్ష్మీ ్మ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేయాలి



**మునగాల జూన్ 18 ప్రభాతవార్త**

హమాలీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగంలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 29న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని అన్నారు. ఈ సమ్మెలో హమాలీ కార్మికులు కూడా పాల్గొనాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తేవడం వలన కార్మిక హక్కులను హరించి వేస్తుందని అన్నారు .ఈ విధానాలకు వ్యతిరేకంగా జులై 29న జరుగు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనంత మైసయ్య గౌడ్, వేట అంజయ్య, జానయ్య, సాలయ్య,రాంబాబు,నాగయ్య,రవి,శ్రీను,సోమశేఖర్ పాల్గొన్నారు.

# అందరి సహకారంతో చెత్త రహిత వార్డుగా తీర్చి దిద్దుదాం

మిర్యాలగూడ. జూన్ 18 ప్రభాతవార్త:

గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా ఉన్న మిర్యాలగూడ పట్టణంలోని అతి పెద్ద వార్డు అయినా రెడ్డి కాలనీలో పరిసరాల పరిశుభ్రతతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించి అందరి సహకారంతో చెత్త రహిత తీర్చిదిద్దుతామని స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) "స్వచ్ఛ మిర్యాలగూడ పరిశుభ్రమైన పట్టణం" అనే స్ఫూర్తితో ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం స్థానిక మున్సిపల్ అధికారుల సహకారంతో జెసిబి తో వార్డులోని ఆవాస ప్రాంతాలు, వీధులను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో చెత్త సేకరణ పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది చెత్త బండ్లు లేకపోవడంతో వార్డులోని పలు అపార్ట్మెంట్లు, ఇండ్ల ముందు కొన్నేళ్లుగా వ్యర్ధాలు చెత్త పేరుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆ సమస్య పరిష్కారానికి ఎవరు చొరువ చూపలేదన్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యేను కలిసిన వెంటనే చెత్త సేకరణకు అదనపు ఆటోలు, సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిరోజు వీధులన్నీ పాటించే కార్మికుల శుభ్రం చేసి చెత్త



తరలించడంతోపాటు, వార్డు ప్రజలు, చిరు వ్యాపారులు చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా వీధుల్లోకి మున్సిపల్ ఆటో వచ్చినప్పుడు మాత్రమే చెత్త వెయ్యాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం, అభివృద్ధి వారి అవసరాలన్నీ తీర్చే లక్ష్యంతో వారికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. వార్డు సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# అమృత పథక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

మిర్యాలగూడ. జూన్ 18 ప్రభాతవార్త:



మిర్యాలగూడ పట్టణ మగ్ర అభివృద్ధికి అమృత పథకంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పారదర్శకంగా వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజారోగ్యం, మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని పలు వార్డులోని ఆవాస ప్రాంతాలతో పాటు శివారు ప్రాంతాలలో, స్లమ్ ఏరియాల లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ తో పాటు, తాగునీటి సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గత పాలకుల నిరక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్ల పట్టణంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై సిసి రోడ్లు వేయడంతో మాన్యువల్ మూతలు మూసేస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో డ్రైనేజీ వ్యవస్థ కూడుకుపై మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. ఆయాశాఖల అధికారుల సమన్వయ సహకారం క్షేత్రస్థాయి స్వీయ పర్యవేక్షణతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో నీటి నిలువ, మురుగు కాలంలో చెత్త లాంటి సమస్యలకు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలని శుభ్రంచేయడంతో పాటు, అంటురోగాలు ప్రజల కుండా మురుగునీటి నిలువలు లేకుండా గుంతలను గూర్చి ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛత చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రజలకు అవగాహన కల్పించి ఫాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలోని అన్ని వార్డులకు ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై పూడుకుపోయిన మ్యానువల్స్ పునరుద్ధనకు నేషనల్ హైవే అధికారుల సహకారంతో వాటి అమలుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావే శంలో ఎండి యూసుఫ్. డి ఈ వెంకన్న. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేకరీలో అగ్ని ప్రమాదం

### రూ.4 లక్షల ఆస్తి నష్టం

మిర్యాలగూడ, జూన్ 18 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న గోకుల్ స్వీట్స్ అండ్ బేకరీలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. బేకరీ యజమాని రాహుల్ అగర్వాల్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు 11 గంటల సమయంలో బేకరీ. అంతస్తు పై విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసీలో మంటలు చెలరేగి పక్కనే ఉన్న ప్యాకింగ్ సామాన్లపై పడటంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. గమనించిన వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ అధికారి యాదగిరి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ, సుమారు నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. రాజీవ్ చౌక్ వద్ద షాపులన్నీ వరుసగా ఉంటాయి కాగా అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేయడంతో అగ్ని కీలలు పక్క షాపులకు విస్తరించకుండా పెను ప్రమాదం తప్పినట్లు అయిందని. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పాఠశాలల అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త



పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. బుధవారం బిసి, ఎస్సి,ఎస్టీ సంఘాల అద్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్కు వినతిపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్నారని, వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే సబ్ కలెక్టర్ స్పందించి తరగతుల వారీగా విద్యార్థులకు తీసుకోవాల్సిన ఫీజుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీస్బోర్డులో పెట్టించి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, తాళ్లపల్లి సురేష్, పరంగి సురేష్, రవీందర్నాయక్, గాదగోని మహేష్గౌడ్, రాజు, నరేష్,సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## మోదీ స్ఫూర్తిని కొనసాగించాలి.

మిర్యాలగూడ. జూన్ 18 ప్రభాతవార్త



పదకొండు ఏండ్లుగా ప్రధాన మంత్రి మోదీ సాగిస్తున్న సుపరిపాలన స్ఫూర్తిని కొనసాగించాలని బీజేపీ మిర్యాలగూడ టూ టౌన్ అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్ అన్నారు. బుధవారం టూ టౌన్ పరిధిలో మొక్కలు నాటిన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచంతో పోటీ పడుతుంది అన్నారు. దేశ ప్రగతికి సూచికగా ప్రతీ ఒక్కరూ మొక్క నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బాష్పాక శంకర్,గుండ్లపల్లి శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి, మహేష్ మహిళా మోర్చా నాయకురాలు కొండేటి సరిత, భాగ్యమ్మ, రేణుక రాష్ట్ర కొండేటి శేఖర్, కార్యదర్శి సాదినేని శ్రీనివాస్ గారు జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి గారు బంటు సైదులు గారు ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, సోమలింగం, లక్ష్మణ్ సింగ్, వేణు, శివ తదితరులు పాల్గొన్నారు ..

## ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం


మిర్యాలగూడ. జూన్ 18 ప్రభాతవార్త



నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం సంభవిస్తుందని నిడమనూరు పిహెచ్సి యోగా శిక్షకురాలు గంధం శైలజ అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన బాలికల గురుకుల పాఠశాల /కళాశాలలో విద్యార్థులతో యోగా చేయించి మాట్లాడారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరగడంతోపాటు, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో చురుకుగా ఉంటారన్నారు. చిన్నతనం నుంచే యోగ సాధన చేయడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు నియంత్రణలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత నాగ రాణి, నాగ సుధా, స్రవంతి, శ్రుతి, పిడి సునీత తదితరులు పాల్గొన్నారు.

## రేపు శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త



ఈనెల 20న మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి-పర్వత వర్ధినిసమేత శ్రీ అగస్తేశ్వరస్వామి వార్ల దేవాలయం అష్టమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు అలయ కమిటి శాశ్వత చైర్మన్చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైన విజయవంతం చేయాలన్నారు. సాయంత్రం 5గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, రాత్రి 9గంటలకుపవళింపు సేవ ఉంటున్నట్లు తెలిపారు.

## అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి






*మేళ్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటింటికి తెలియజేయాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని, అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని వందశాతం బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దేవిశెట్టి రామమూర్తి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, మల్లెల నాగిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, నరాల కొండారెడ్డి, లకావత్ సైదులు, మల్‌రెడ్డి కృష్ణారె డ్డి, రేపాకుల కోటయ్య, జానయ్య, పులిచింతల అంజిరెడ్డి, మార్తాల సీతారాంరెడ్డి, సోమనబోయిన బాలరాజు, బోగాల మోహన్‌రెడ్డి, అంతయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్‌తోపాటు మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచితంగా తరగతి డైరీలు పంపిణీ



*మేళ్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త*

మం రామాపురం గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తల్లిదం డ్రులను, గ్రామస్థులను ఆహ్వానించి తరగతి గదుల డిజిటలీకరణ, ఇ తర ఆధునిక సౌకర్యాలను చూపించారు. మొక్కల పెంపకం, ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులందరికీ ఉచితంగా తరగతి డైరీలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. మొక్కలు నాటారు. మొక్కల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాము లు నాయక్, గంధం రంగారావు, కొటె ట రవీంద్రరావు, పిన్ని మధు, బొగ్గారపు మదన్ మోహన్‌గుప్త, అర వ్వపల్లి హనుమంతరావు, ఉయ్యాల నాగేశ వ్వరరావు, ఎం.భాస్కర్‌రావు, బాలాజీ, పి.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖర్‌రావు, సిహెచ్. ఉపేందర్, షేక్ రహనా, ఈవి అరుణకుమారి పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపికలో విద్యార్థులు పాల్గొనాలి

*మేళ్లచెరువు జూన్ 18 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం తల్లిదం డ్రులను, గ్రామస్తులను ఆహ్వానించి తరగతి గదుల డిజటలీకరణ, ఇతర ఆధునిక సౌకరా ్యలను చూపించారు. హరితహారం గురించి, మొక్కల పెంపకం గురించి, పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. 19వ తేది గురువారం మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రంలో ని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో చేరేందుకు ఎంపిక గురించి మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలో ని అన్ని గ్రామాలకు చెందిన 4వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ఈ కార్య క్రమంలో పాల్గొని క్రీడా పాఠశాలల ఎంపిక అర్హతను సాధించాలని కోరారు. ఈ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ్ సహకారంతో అభివృద్ధిలో పరుగులు

*హుజూర్‌నగర్ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:*

నీటిపారుదల, పౌరసరపరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి లో పరుగులు తీస్తుందని హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్రాల వీరారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లక్కవరం గ్రామం నుండి మగ్దుమ్‌నగర్ వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. లక్కవరం నుండి మగ్దుమ్‌నగర్ వరకు రెండు కోట్ల 20 లక్షల రూపాయలు బీటీ రోడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి ఉత్తమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మూడెం గోపిరెడ్డి ,చవగాని సైదులు, చామకూరి గురుపాదం ,చామకూరి మధు, కోటయ్య, శాంతయ్య, రామయ్య ,మైసయ్య, అరవింద్ ,గురవయ్య ,సతీష్, సీతయ్య ,ప్రసాద్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్‌వైజర్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో తాత్కాలి క ప్రాతిపదికన ఖాళీగా ఉన్న హెల్త్ సూపర్‌వైజర్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దున్నా వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు బిఎస్‌సి నర్సింగ్ లేదా జనరల్ నర్సింగ్ పూర్తి చేసిన పురుష అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ నెల 20వ తేది ఉదయం 11గం.ల నుంచి శుక్రవారం సాయంత్రం 5గం.లలోపు అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే ఎంపిక ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. విద్యార్హతతోపాటు అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడి ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఐఎన్‌టియుసి అనుబంధ ఏ-1 లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలకు పిసి నెంబర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు విధిగా లైసెన్స్, వ్యక్తిగత, వాహన ఇనూ ్సరెన్స్‌లను కలిగి ఉండాలని అన్నారు. వాహనాలు నడిపేటపుడు రహదారులపై జాగ్రత్త వహించడటంతోపాటు విధిగా ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేకపోతే చర్యలుంటాయని హెచ ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టియుసి నాయకులు బెల్లంకొండ గురవయ ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, చిం తకాయల రాము, పాశం రామరాజు, మద్దం నాగేందర్, కోలపూడి యోహాన్, షేక్ రఫీ, ఎస్‌కె.ముస్తాఫా, వెంకన్న, లింగరాజు, కోళ్లూరు రాము, ఇతర ఆటోడ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.


## ఎస్సీ గురుకుల పాఠశాలలో యోగా డే

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మరియు కళాశాలలో 11వ అంత ర్జాతీయ యోగాడే పురస్క రించుకొని ప్రభుత్వఆయుష్ డాక్టర్ సతీష్‌రెడ్డి, యోగా ట్రైనర్ బి.రామాంజనేయరెడ్డి, ఫార్మసిస్ట్ శంకర్ బుధవారం విద్యార్థులకు యోగా అవగాహన, శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. విద్యార్థులకు ధ్యానం, యోగాసనాలు, యోగా ప్రణామాలు తేలిక పద్ధతిలో ఎలా చేయాలో నేర్పించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ దున్నా వెంకటేశ్వర్లు, ఉపాధా ్యయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలంలో దేవాదాయ శాఖకు భారీ ఆదాయం
## రూ 12లక్షల 57 వేల ఆదాయము



*హుజూర్‌నగర్ రూరల్, జూన్18, ప్రభాతవార్త:*

లింగగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము అదీనం లోని వ్యవసాయ భూమి కౌలు వేలం లో దేవాదాయశాఖ కు భారీ ఆదాయం లభించినట్లు ఆలయ ఈ వో గుజ్జుల కొండారెడ్డి బుధవారం తెలిపారు. గ్రామంలో దేవాదాయ ధర్మాదాయశాఖ అదికారులు , బూరుగడ్డ వేణు గోపాల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము ఈవో యం.పి లక్ష్మణ్‌రావు పర్యవేక్షణ లో వేలం నిర్వహించారు. 28ఎకరాల 30 గుంటలకు 2025.2026 నకు వేలంలో రూ. 12లక్షల 57 వేల ఆదాయము వచ్చినట్లు ఈ వో తెలిపారు. ఈ వేలం లో ఆలయ చైర్మన్ యల్లంశెట్టి మంగులు, గ్రామ స్తులు యం.డి నిజాముద్దీన్, కర్నాటి అంజిరెడ్డి, చలమల రాఘవయ్య, ఈడ్పుగంటి వెంకటేశ్వర రావు, కట్ట గోపాల రావు, తోకల శ్రీను, కీసర ఉపేందర్, మునీర్, సలాం పాల్గొన్నారు .




## డిగ్రీ అడ్మిషన్లకు నేడే చివరి తేది

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*

ఇంటర్ పాస్ అయి డిగ్రీలో వివిధ కోర్సుల్లో దోస్త్ ఆన్‌లైన్ విధానం ద్వారా అడ్మిషన్లు పొందేందుకు గురువారం చివరిరోజు అని హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ సోమపంగు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు బిఏ. బికాం., బిఎస్‌సి, బి.జడ్‌సి, కోరు ్సలలో చేరేందుకు ఒకరోజు మాత్రమే అవకాశం ఉందని అన్నారు. ఉన్నత విద్యాశాఖ అనుబంధంగా దోస్త్ ఆన్‌లైన్ విధానంలో మీసేవా లేదా టి సేవాలతోపాటు కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని విద్యార్థులు గమనించాలన్నారు. ఇతర వివరాలకు దోస్త్ కోఆర్డినేట ర్ డి.సురేష్, సెల్: 9963941397 కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల క్రికెట్ విజేత కెకెఆర్ యూత్



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*

దారా రాంబాబు మెమోరియల్ రెండు రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కెకెఆర్ యూత్ టీం మొదటి బహుమతిని సాధి ంచింది. పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంప్‌లో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో కెకెఆర్ యూత్ సాముల రాంరెడ్డి యువ సేన టీంల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా, ఆసక్తికరంగా జరిగింది. ఈ పోటీలో కెకెఆర్ యూత్ మొదటి బహుమతిని ఆ జట్టు కెప్టెన్ గుంజ పిచ్చయ్య రూ.50 వేల నగదుతోపాటు కప్‌ను గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని సాముల రాంరెడ్డి యువసేన కెప్టెన్ కర్నె కృష్ణ రూ.30 వేల నగదు, రన ్నరప్ కప్‌ను అ ందుకున్నారు. ఇక మూడవ బహుమతి మఠంపల్లికి చెందిన మట్టపల్లిరావుయూత్, 4వ బహుమతి లెవెన్ బుల్లెట్ ్స టీం జట్లు గెలుచుకున్నాయి. విజేతలకు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి బహుమతులు అందజేయగా కార్య క్రమంలో ఆర్గనైజర్ గొల్లగోపు నవీన్‌కుమార్, అడ ్వకేట్ ఎస్.రవికుమార్, నా రాయణరెడ్డి, రమేష్‌రెడ్డి, రాజాలిబాబా, కర్నె కృష్ణ, కుక్కడపు నర్సింహారావు, పండ్ల హుస్సేన్, దేవిశెట్టి రవి, దొంతగాని భాస్కర్, శ్రీకాంత్, కిరణ్, హని, సలీం, సాయి తదితరు లు పాల్గొన్నారు.

## ఇనుకుర్తి చైతన్యక్రాంతికి డాక్టరేట్



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఇనుకుర్తి చైతన్యక్రాంతి వాణిజ్యశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందారు. చైతన్యక్రాంతి హైద్రాబాద్‌లోని ఎస్‌ఎన్‌పి గ్లోబల్ కంపెనీలో ప్రస్తుతం సీనియర్ అపి ్లకేషన్ స్పెషలిస్ట్‌గా పని చేస్తున్నారు. ఈయన ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్యశాస్త్రం ప్రొఫెసర్ ఎస్.కవితాదేవి పర్యవేక్షణలో సాఫ్ట్‌వేర్ క ంపెనీల పనితీరు, విశ్లేషణ-హైద్రాబాద్‌లో ఎంపిక చేసిన కంపెనీలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించి యూనివరి ్సటీ ద్వారా డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పొందిన చైతన ్యక్రాంతిని సహ ఉద్యోగులు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మిత్రులు, బంధువులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆస్పత్రి స్థలం కోసం రఘునాథపురంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక సమావేశం

*రాజాపేట, జూన్ 18 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన దాత కానుగంటి పద్మా నరసింహారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రి భవనం నిర్మిస్తానని ప్రకటించడంతో స్థల ఏర్పాటు కోసం బుధవారం జిల్లా అదనప కలెక్టర్ భాస్కరరావు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పలువురు అధికారులు, గ్రామస్తులు, నాయకులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. సుమారు ఎకరం స్థలం అవసరం ఉండగా గ్రామస్తులు ప్రభుత్వానికి సంబంధించిన రెండు స్థలాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతు వేదిక దగ్గర, ఎస్సీ వాడలో అవసరమైన స్థలం ఉన్నట్లు గ్రామస్తులు చెప్పారు. అట్టి స్థల పరిశీలన చేసి పూర్తిస్థాయి



వివరాలను కలెక్టర్ కు అందజేయాలని తహసిల్దార్ ఇంద్రాకర్ అనితను అదరపు కలెక్టర్ ఆదేశించారు. జనాభా సంఖ్య ఇతర ఆసుపత్రి సేవల వివరాలను రాజపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య ద్వారా పలు వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థల సేకరణ, భవన నిర్మాణం బాధ్యతలను మండల స్థాయి అధికారులు తీసుకోవాలని సూచించారు. దాత కానుగంటి పద్మా నరసింహారెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు ఆధునిక పద్ధతిలో ఆసుపత్రి భవనం నిర్మించనున్నట్లు సొంత గ్రామం రుణం తీర్చుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఆదర్శనీయులని కొనియాడారు. త్వరలోనే స్థల సేకరణ చేపట్టి నిర్మాణం పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపీడీవో నాగవేణి, డాక్టర్ ప్రవీణ్, రాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, గ్రామ కార్యదర్శి నవీన్, తదితరులు ఉన్నారు

## బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో వేసిండు

*తుర్కపల్లి, జూన్ 18 ప్రభాతవార్త*

బ్తంగారు వాసాలమర్రి గా చేస్తానని బంగాళాఖాతంలో వేసిండని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం పాసాలమర్రిని దత్తత తీసుకొని బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి అన్ని ఇండ్లను కూలగొట్టి 450 ఇండ్లు సాంక్షన్ చేసి పత్రాలకే పరిమితమైందని ,ఒక్క ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. సుమారు 250 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను నేడు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాటలకు పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక



పోతున్నారని అన్నారు. తిరుమలాపూర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో 1500 కోట్లతో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆడలేక మద్దెల బాగాలేదన్నట్లుగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి కోసం పత్రాలకే పరిమితమైనారని, ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, 10 ఏండ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. సీఎం ఒక్కొక్కటి పనులు చేసుకుంటూ వస్తున్నారన్నారు. ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వాసాలమర్రి గ్రామంలో అందరికీ ఇండ్లు, డ్రైనేజీ, సిసి రోడ్లు అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల కు నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తప్పులు తెలుసుకొని మా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేడు వస్తున్న మంత్రికి అధిక సంఖ్యలో గ్రామస్తులు స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పనిగట్ల సుదర్శన్ ,డొంకని వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, పల్లపు రమేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి..



*.ఆలేరు జూన్ 18 ప్రభాతవార్త*

వ్తన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని,భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని సంరక్షి ంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. బుధవారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే మనం చెట్లు నాటాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టును నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ జగన్మోహన్,గుట్ట మాజి ఎంపీపీ చీర శ్రీశైలం, మాజి ఎంపీటీసీ మదని పుష్ప పిలిఫ్, మెప్మా రిసోర్స్ పర్సన్స్,యాదగిరి, ప్రసాద్,బాలకుమార్, అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయే




*ఆలేరు జూన్ 18 ప్రభాతవార్త*

ర్త్రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ పాలనలోనే పేదల సొంతింటి కలలు నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్ తెలిపారు.బుధవారం పట్టణ కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూ రెన లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని పేదలకు సొంతింటి కలలను నెరవేర్చే కార్య క్రమం ప్రభుత్వం చేపట్టడం జరిగిం దన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభు త్వం అడుగులు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కలకుంట్ల లోకేష్, ఎండీ షరీఫ్, జుకంటి సంపత్, పర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా జెల్లీ

*ఆలేరు జూన్ 18 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన గొర్ల కాపరి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం ఎన్నుకున్నారు .జిల్లా ఉపాధ్యక్షుడిగా జల్లి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో గొల్ల కురుమల సమస్యల కోసం అంతరించిపోతున్న కులవృత్తులను కాపాడటకు 559,1016 జీవోలను అనుసరిస్తూ గొల్ల కురుమలను ప్రకృతి పరంగా గ్రామాల్లో వృత్తిదారుల సమస్యలపై జిల్లాల్లో పోరాటాల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు

# యాదగిరి గుట్ట




## రేణికుంట కాలనీ పాల చైర్మన్ గా దశరధ

*రాజాపేట, జూన్ 18 ప్రభాతవార్త*



రాజాపేట మండలం లోని రేణికుంట కాలనీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన డైరెక్టర్లను బుధవారం ఎన్నుకున్నారు. బోళ్ల నర్సిరెడ్డి,బొడ్డు భూపాల్, రంగ ప్రశాంత్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. చైర్మన్ గా పోసుకొండ దశరథను బోళ్ల నర్సిరెడ్డి బలపరచగా బొడ్డు భూపాల్ సూచించారు. మిగతా డైరెక్టర్లు అందరు కలిసి పోసుకొండ దశరథన ఏకగ్రీవంగా చైర్మన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పోసుకున్న దశరథను సత్కరించి అభినందించారు.

## అంబేద్కర్ యూత్ ఆర్థిక సహాయం

*రాజాపేట, జూన్ 18 ప్రభాతవార్త*

రాజాపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల కోట రాములమ్మ మృతి చెందగావారి కుటుంబ సభ్యులకు బుధవారం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు,యువకులు మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

ఎన్. ఎఫ్. బి. ఎస్. పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలి : తహసిల్దార్ ఇంద్రకర్ అనిరాజాపేట, జూన్ 18 ప్రభాతవాన్తేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం పథకానికి వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఓ ప్రకటనలో తెలిపారు. బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 2017 సంవత్సరం తర్వాత భర్త చనిపోయిన వితంతువులకు ప్రభుత్వం రూ.20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని, దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్, బ్యాంకు పాస్ బుక్, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్, దరఖాస్తుదారుని ఫోటోను జతపరిచి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## సాయిగూడెం పురామానవుల ఆవాసమే

### సాయిగూడెంలో చరిత్రపూర్వయుగం పురావస్తువుల జాడ





*ఆలేరు జూన్ 18 ప్రభాతవార్త*

ఆ్తలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో కూలినగడి ఒకటి వుంది. ఆ గోడకట్టడానికి వాడిన మన్ను పాటిగడ్డ నుంచి తవ్వితెచ్చిందే. అందుకే ఆ గోడల నిండా కుండపెంకులు, రాతిముక్కలు, టెర్రకోట బొమ్మముక్కలు అగుపడుతుంటాయి. కొత్త తెలంగాణచరిత్రబృందం సభ్యుడు,సాయిగూడెం నివాసి హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే గణేశ్ ఈ గడిగోడలో గుర్తించిన పురావస్తువులలో ఒక అగేట్ రాతిముక్క, సాతవాహనకాలపు ఒక టెర్రకోట చిలుం ముక్క, విరిగిన ఒక సూక్ష్మరాతియుగపు పనిముట్టు(మైక్రోలిథ్) వున్నాయి. రాతిముక్క కాలమైతే కోట్లసంవత్సరాలుంటుంది. సాతవాహనకాలపు పురావస్తువు వయస్సు 2వేలయేండ్లు. సూక్ష్మరాతియుగపు పనిముట్లు పదివేలయేండ్ల కిందటిది. ఈ పురావస్తువుల గురించి 'సాయిగూడెంలోని మల్లన్నగుట్ట చరిత్రపూర్వయుగం ఆనవాళ్ళున్న తావు.ఆలేరువాగు, ఏదులవాగు దరుల్లో పాతరాతి యుగంఆనవాళ్ళు లభించాయని ఎస్.నాగభూషణరావు అనే ఆర్కియాలజిస్టు తన పీహెచ్డీ, పరిశోధన గ్రంథం 'స్టోన్ఏజ్ కల్చర్స్ ఇన్ నల్గొండ ' లో రాసారు' అని చరిత్రబృందం కన్వీనర్ ం హరగోపాల్ వివరించారు.

## గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయండి

*సూర్యాపేట టౌన్, జూన్ 18, ప్రభాతవార్త:*

ఈనెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లి లింగమంతుల స్వామి దేవస్థాన కమ్యూనిటీ హాల్ లో జరిగే గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా మూడవ మహాసభ ను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. బుధవారం వి.ఎన్ భవన్ లో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రెండో విడత గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలని కోరారు. పశు వైద్యశాలలో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు,మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామం సొసైటీకి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల, కురుమలకు వృద్ధాప్య పెన్షన్



అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. పెంపకం దారులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సూర్యాపేటజిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు మట్టిపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు కంచు కోట్ల శ్రీనివాస్,రాజుల నాగరాజు, జిల్లా నాయకులు వేల్పుల వెంకన్న, గుండాల శివ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ పరికరాల దరఖాస్తూ గడువు జూన్ 30 వరకు పొడగించాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 18, ప్రభాతవార్త:*



దివ్యాంగుల సహాయ పరికరాల దరఖాస్తు గడువు జూన్ 30 వరకు పొడిగించాలని, నోటిఫికేషన్ సవరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి ఆర్ డి ) రాష్ట్ర ఉపాధ్యక్షులుజేర్కొని రాజు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఉర ముత్యాలమ్మ దేవాల్నయలో జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య అధ్యక్షతన ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సమావేశ హాజరై ఆయన మాట్లాడుతూ వికలాంగులు సహాయ పరికరాల పొందెందుకు దరఖాస్తూ గడువు జూన్ 30 వరకు పొడగించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ సవరించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నోటిఫికేషన్ తేదీ 06.06.2025 నాడు విడుదల చేసినారు. ఇందులో 07.06.2025 నుండి 18.06.2025 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తూ చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయం చేయడం సరైంది కాదు. కేవలం 11 రోజుల వ్యవదిలో దరఖాస్తుకు అవసరం అయిన సర్టిఫికెట్స్ తీసుకోవడం సాధ్యం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలి. 35 కోట్ల రూపాయలతో పరికరాలు ఇవ్వాలని నిర్ణయం చేసిన అధికారులు దరఖాస్తూ చేసుకోవడానికి కనీసం 30 రోజుల సమయం అయిన ఇవ్వాలి. 11 రోజుల కాలపరిమితి పెట్టడం అంటే లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది.ఆన్లైన్లో దరఖాస్తూ చేయాలనే నిబంధన వలన వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది.దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలి. పరికరాల కోసం అనేక నెలల నుండి ఎదురుచూస్తున్న వికలాంగులకు అధికారుల నిర్ణయం వలన నష్టం జరిగే అవకాశం ఉంది.తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ను సవరించాలని, దరఖాస్తు గడువు కనీసం జూన్ 30 వరకు పొడగించాలి. ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ 6000 వేలు ఇస్తామని మాట తప్పింది. తక్షణమే పించిన్ పెంచాలని, కొత్త ఫింక్షన్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా మహిళ విభాగం హర్షియా తాబాసుమ్ రుక్సానా, చింత సంతోష, జానయ్య,సంతోష్,కొండయ్య కాంత్రి,సత్యం,రంగయ్య దేవయ్య తదితరుల పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోడానికి బిఆర్ఎస్ సిద్ధం

## మాజీ ఎంపీ బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

*సూర్యాపేట టౌన్, జూన్ 18, ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ కి చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదిక కానున్నాయని బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కావాలని మొదటి నుంచి బిఆర్ ఎస్ కోరుతుందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అనేక ఎన్నికల్లో బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని రాజ్యాంగపరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామనే తప్పుడు మాటలు మానుకోవాలి అన్నారు. గతంలో జరిగిన కులగణనలో కూడా బీసీల జనాభాను తగ్గించి 56!! గా చూపించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాలేశ్వరం విషయానికి వస్తే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ల వివరణలను తీసుకున్న గోష్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీనట్స్ ఇవ్వాలని అడగగా నేటి వరకు ఇవ్వకుండా దాట వేస్తుందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు మంత్రివర్గ ఆమోదంతో ప్రణాళిక బద్ధంగా ఇంజనీర్ల సూచన మేరకు కట్టడం జరిగిందని కెసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై కోపంతో కూలిన పిల్లర్ ను వంకగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మూలకు పెట్టిందన్నారు. కేటీఆర్ ఈ కార్ రేస్ నిర్వహణ మంత్రివర్గ ఆమోదంతో జరిగిందని చెల్లింపులు కూడా సక్రమంగా జరిగాయని స్పష్టత ఇచ్చాడన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై 16 మాసాల్లో 15 కేసులు పెట్టి ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ప్రశ్నించవద్దని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కలసి బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. రైతంగానికి యాసంగి రైతు భరోసాను ఇవ్వకుండానే వానాకాలం రైతు భరోసాను ఎన్నికల స్టంట్ లో భాగంగా ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా గ్రామాల్లో కెసిఆర్ చేసిన ప్రతి కార్యక్రమాన్ని కనుమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కనీసం కాలువలు తీసేందుకు బ్లీచింగ్ వేసేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ బిక్ష కాదని బీసీల హక్కు అని రాజ్యాంగంలో బీసీల రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేయాలన్నారు. కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న మీరు కెసిఆర్ పై కేసు పెట్టే అంత పెద్ద వాళ్ళ అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మంత్రులపై చేస్తున్న ఆరోపణలను, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమేనని రైతులకు కేసిఆర్ ఇచ్చిన ఐదు లక్షల రైతు బీమాకు ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.






## కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలి

*తుంగతుర్తి. జూన్ 18.ప్రభాతవార్త:*



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలని జై బాబు జై భీమసంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కోరారు. బుధవారం తుంగతుర్తిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవిని ఇంతవరకు ఎస్సీలకు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే సామేలు చొరవ తీసుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన చింతకుంట్ల వెంకన్నకు కేటాయించాలని కోరారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, అబ్దుల్, మల్లెపాక సుమన్, పరుశురాములు, బొంకూరీ జలంధర్, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల మైసయ్య, చింతకుంట్ల నగేష్,కొండగడుపుల నవీన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసా పథకాన్ని నిలిపివేయడం విచారకరం

*తుంగతుర్తి. జూన్ 18. 18.ప్రభాతవార్త:*

రాజీవ్ యువ వికాసా పథకాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ పార్టీ చేత కానితనానికి నిదర్శనం అనిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబు అన్నారు మండల కేంద్రంలోఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువకులకు అందిస్తున్నటువంటి



సబ్సిడీ రుణాలను పేరు మార్చి రాజీవ్ యువ వికాసంగా ఎంతో గొప్పగా ప్రారంభించి యువకులని ఆఫీసుల చుట్టూ మీ సేవ చుట్టు తిప్పించి ఊరించి ఊరించి ఉసురుమనిపించారని అన్నారు . కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయారని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేకపోతుందని అన్నారు .ఏ మొహం పెట్టుకొని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని వచ్చే స్థానిక ఎన్నికల్లో యువత రైతులు విద్యార్థులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ బొంకూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గోన్యనాయక్ తాండ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాసం కార్యక్రమం

*వీర్నపల్లి ప్రభాత వార్త*

: మండలంలోని బావుసింగ్ నాయక్ తండా గ్రామం గోన్యానాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రం 6 లో బుధవారం రోజు బడిడు పిల్లలకు అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి జ్యోతి, అంగన్వాడీ ఆయా,విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు



## కస్తూర్బా పాఠశాలలో వరంగల్ ఎంపీచే అభివృద్ధి కార్యక్రమాలు



ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 18:

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామం శివారులోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో 25లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు మరియు 3లక్షల 50వేల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను అలాగే ముప్పారం గ్రామంలో 27లక్షల కూడా నిధులతో నిర్మించిన సిసి డ్రైన్ మరియు 20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ డా.కాడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.వంటగదిలో భోజనం, బియ్యం, కూరగాయలతో పాటు వంట సరుకులు, వసతులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్యను అందిస్తానని వారిని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, పీఆర్ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్, ఏఈలు, మెడికల్ ఆఫీసర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పల్లె పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి

.రాయపర్తి ప్రభాతవార్త జూన్ 18



పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలోని పోతి౼ండ్డిపల్లి గ్రామం మరియు దరియా తండా గ్రామాల్లో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాల ్గొన్నారు. గ్రామ ప్రజల మధ్యకి వెళ్లి, వారి సమస్యలు స్వయంగా విని, ప్రాముఖ్యత కలిగిన అంశాలను గుర్తించి స్పందించారు.ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా, తమ గ్రాస్పందించారు వారి దృష్టికి తీసుకువచ్చారు. వారు గ్రామ వీధుల్లో నడుచుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ముచ్చటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,పల్లెబాట ద్వారా ప్రజల గడపకు చేరి వారి మనసును తెలుసుకోవడమే మా ప్రభుత్వం లక్ష ్యం. పోతిరెడ్డిపల్లి, దరియా తండా గ్రామాల్లో పర్యటించడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. ఇక్కడి ప్రజలు తాగునీటి సమస్యలు, రహదారి అభివృద్ధి, అన్నింటినీ ఆవలోకించాను. వీటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే గారితో చర్చించి చర్యలు తీసుకుంటాను.పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి అత్యంత కృషితో పనిచేస్తున్నారు. వారి నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. చిన్న వయసులోనే వారు చూపిస్తున్న ప్రజాప్రేమ, సేవా భావం అభినందనీయం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల తరపున సమస్యలను వినిపించగా, శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి వాటిని సమర్థంగా సమాధానమిస్తూ హామీలు ఇచ్చారు.

## అన్నదాతకు పంట సాయం అందేనా

### కౌలు రైతుకు సర్కార్ చేయూతనిచ్చేనా.

(పరకాల ప్రభాత వార్త)

ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికి రైతుభరోసా అందిస్తామని ఓ వైపు సర్కార్ చెబుతున్నా ఈ సొమ్ములు మా చేతికి అందుతాయా అనే మీమాంసంలో అంతర్మథనంలో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది.ఎకరాతో అవసరంలేదంటున్నప్పటికి కేవలం రెండు ఎకరాలు మాతమే ఉన్న రైతుకు మాత్రమే రైతు భరోసా పడుతుందని కాంగ్రెస్ వర్గాలనుండి వినిస్తున్న మాటలతో అన్నదాతలు బేంబేలెతిపోతున్నారు.ఇదిలాఉండగా మొత్తానికి రెండెకరాలు ఉన్న రైతు మాత్రం ఎలాంటి మానసికంగా ఆందోళన చెందకుండా భరోసాతో తమ వ్యవసాయపనుల్లో నిమగ్నమవుతున్నారు.ఎకరలతో సంబంధం లేకుండా అందరికీ రైతు భరోసా...!! తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నట్లు జరుగుతున్న ప్రచారంతో ఓకింత ధైర్యంతో ఉన్నారు. ఈ శుభవార్తను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతాంగం సంబరంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఈ పథకం అమలుతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది. ఎకరాలతో సంబంధం లేకుండా.. అర్హులైన రైతులందరి ఖాతాల్లో ఎకరానికి ఒక్క సీజన్ కు రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా అన్నదాతలు చెప్పుకుంటునారు.. రైతు భరోసా.. సమగ్ర పంట పెట్టుబడి సహాయం..కౌలు రైతుకు చేయూనిచ్చెనా..! ఇదిలా ఉండగా వ్యవసాయభూములు కౌలుకు తీసుకుని సాగు చేసున్న రైతులకు రేవంత్ సర్కార్ లో చేయూత లభిస్తుందా అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కౌలు రైతుకు సాయం అందించలేమని ఖరాఖండిగా చెప్పడంతో ఈ ప్రభుత్వంలోనైనా సాయం దక్కుతుందా అనే ఆశతో ఎదురుచూసున్నారు.ఎందుకంటే కౌలుకు పొందిన భూమి ఈ రైతుకు భూయజమాని ఎలాంటి పత్రం ఇవ్వకపోవడంతో తమకు ప్రభుత్వసాయం ఎలా అందిస్తారని మదనపడుతున్నారు.ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఓ ప్రకటన చేసి కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేసున్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

పరకాల జూన్ 18 (ప్రభాత వార్త

)తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం క్రింద పంట పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో సకాలంలో జమ చేయడం పట్ల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం క్రింద డబ్బులు జమ అవుతాయని ప్రకటించి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వుంటుందని స్పష్టం చేశారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతులందరికీ వారి ఖాతాల్లో ఎకరాకు రూ.6,000 చొప్పున జమ చేసేందుకు నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ, యావత్ రైతాంగానికి తీపి కబురు అందించారన్నారు.ప్రజా పాలనలో వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని రైతులకు ఆర్థికంగా చేయూత అందించి వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మంత్రి వర్గానికి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టీపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



## దోస్త్ 3 ఫేజ్ డిగ్రీ అడ్మిషన్లకు నేడే చివరి రోజు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 18 :

స్థానిక పింగిలి ప్రభుత్వ కళాశాల డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియలో దోస్త్ పేజ్ 3 రిజిస్ట్రేషన్ జూన్ 19న ముగు స్తుందని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలిపారు. దోస్త్ 3వ ఫేజ్ రిజిస్ట్రేషన్ !! వెబ్ ఆప్షన్ లు జూన్ 19వరకు చేసుకోవాలని,ఫేజ్ 3 సీట్ అలాట్మెంట్ జూన్ 23న జరుగుతుందని,ఫేజ్ 3 ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 23 నుంచి 28 వరకు చేసుకోవాలన్నారు. కళాశాలకు వచ్చి ఉచితంగా దోస్త్ ద్వారా బి.ఏ,(తె.మీ !! ఇం.మీ) బికాం(కంప్యూటర్స్ ఇం.మీ),బి.కాం (ఈ కామర్స్ ఇం. మీ ),,బి.బి. ఎ (ఇం.మీ )బి.ఎస్సీ (ఫిజికల్ సైన్స్ ఇం.మీ) బి.ఎస్సీ (లైఫ్ సైన్స్ ఇం.మీ), బి ఎస్సీ (హెల్త్ కేర్ మేనేజ్మెంట్)లలో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

పరకాల జూన్ 18 (ప్రభాత వార్త

)ప్రతిరోజు యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవిస్తామనీ యోగ గురువు కొలుగూరి రాజేశ్వరరావు అన్నారు.పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగావాక్ నిర్వహించి యోగా ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉదయం, సాయంత్రం విధిగా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవనం సాగిస్తారని అన్నారు.యువత, విద్యార్థులు, ప్రజలందరూ కూడా ప్రతిరోజు యోగా చేయటం వల్ల స్థిరమైన ఆలోచనలు కలుగుతాయని, షుగర్, బిపి, థైరాయిడ్ లాంటి జబ్బులకు దూరం కావచ్చుని, నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన అన్నారు. మానసిక ఉల్లాసం, మనోధైర్యం కూడా యోగ వల్ల కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాతో 100 సంవత్సరాల పైన బ్రతికిన వారు ఎందరో ఉన్నారని ఆయన అన్నారు. యోగా నిత్యం చేయవలసిన ప్రక్రియ అని, మన జీవన విధానంలో ఒక భాగం అని సూచించారు.



## ఇందిరమ్మ ఇల్లు మా నిరుపేద తలుపు తట్టేనా

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 18



రాయపర్తి టౌన్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల అయోమయం దేవుడు కరుణించినా పూజ ాారి అడ్డగించినట్టు ఉంది రాయ ుపర్తి టౌన్ లోని ఇంది రమ్మైండ్ల పరిస్థితి ఇందిరమ్మ ఇండ్లు రాయపర్తి మండలంలో బేస్మెంట్ లెవెల్ కి వెళ్లినా కూడా రాయపర్తి టౌన్ లో ఇంకా ఇందిరమ్మ ఇండ్ల ఫైనల్ లిస్ట్ అవుట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఫైనల్ లిస్ట్ 65 మందికి నిరుపేదలకు బిలో ప్రాపర్టీ లెవెల్ లో ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇల్లు సాంక్షన్ చేయవలసి ఉంది. కానీ ఇప్పటివరకు కూడా ఇంకా ఇవ్వకుండా ఉండడానికి కారణం ఏమిటి? అనేది లబ్ధిదారులు కి అయోమయానికి గురిచేస్తుంది. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందో రాదు అని నిరాశ తో ఉన్నారు.నిరుపేదలు బిలో ప్రాపర్టీ లెవెల్ లో ఉన్నవారు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాయపర్తి టౌన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఏ లాంటి అవకతవకలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మాకు తొందరగా ఇల్లు వస్తే కట్టుకొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని మా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాలకై నోటిఫికేషన్ విడుదల

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 18 :

సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోకల బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ స్టడీ సెంటర్లో 2025 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ ప్రకటన విడుదలైందని కోర్సు కోఆర్డినేటర్ సుంకరి జ్యోతి తెలిపారు .ఇందులో భాగంగా రెండు సంవత్సరాల ఎమ్ ఏ ( తెలుగు, ఆంగ్లం, హిందీ, ఉర్దూ, హిస్టరీ ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ ) ఎంకాం, ఎంబీఏ ఎమ్మెస్సీ ( అప్లైడ్ మ్యాథమెటిక్స్,బాటని,జువాలజీ,కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎన్విరాన్మెంటల్ సైన్స్)లతో పాటు ప్రొఫెషనల్ కోర్సులైన బి ఎల్ఐ ఎస్ సీ, ఎం ఎల్ ఐ ఎస్సీ) మరియు వివిధ రకాల ఒక సంవత్సరం డిప్లమో కోర్సులు కలవు. ఆసక్తి కల అభ్యర్థులు ఆగస్టు 13 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సూచించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీర్లపై ఆరోపణలు

మోత్కూర్ జూన్ 18 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అధికార ప్రతినిధి బీర్ల అయిలయ్య చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం మోత్కూర్ లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంట్లో పని చేస్తున్న వ్యక్తి సూసైడ్ చేసుకోవడంలో వ్యక్తిగత కారణాలు తప్ప ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఇలాంటి సంబంధం లేదని మహిళల పట్ల గౌరవంగా ఉండే ఎమ్మెల్యే మహిళలు ఆశీర్వదించారు కాబట్టే భారీ ఓట్లను పొంది ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదని వారు హితవు పలికారు. నియోజకవర్గంలో 1500కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభివృద్ధి కొనసాగించారని నియోజకవర్గంలో ప్రతి మహిళపై గౌరవంగా అక్క, చెల్లి, అమ్మ.అని



సంబోధించే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శించడం సరి అయింది కాదని అన్నారు నియోజకవర్గానికి మరియు జిల్లా కేంద్రాలకు రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకొచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయించడం పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయడం ముఖ్యమంత్రితో ఉన్న సన్నిహితాన్ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు నిరాధారణమైన ఆరోపణలు చేసి మన్ననలు పొందాలని చూస్తున్నారని ప్రజలు ఎప్పటికప్పుడు నిశ్చితంగా పరిశీలించి కాంగ్రెస్ పక్షాన మహిళలు ఉన్నారని వారు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి కాక పేద కుటుంబాలకు అండగా ఉండటంప్రజల నోటిలో నాలుక లాగా ఉన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను లేని విమర్శించడం తగదని అన్నారు. ఒక బీసీ మహిళకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి గౌరవం దక్కించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మహిళల పట్ల అపారమైన గౌరవ ఉన్న ఎమ్మెల్యేని విమర్శిస్తే ఊరుకోమని వారు తెలిపారు

## కాలువ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 18 ప్రభాతవార్త

కాలువ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం బృందం అధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెం బ్రిడ్జి మైల్ 41వద్దకు కోతలకు గురవుతున్న కాలువ కట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 179 కిలోమీటర్లు విస్తరించి ఉందని, గతంలో ఎడమకాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని, అక్కడక్కడ సిసి లైనింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేశారన్నారు. కాలువ కట్టలుపూర్తిగా తెగిపోయే పరిస్థితి ఉందని, ప్రస్తుత వానకాలం సీజన్ రానుందని, అగస్టులో సాగు నీరు విడుదల చేస్తే అ వరదలకు కాలువ కట్టలుపూర్తిగా తెగిపోయే అవకాశం ఉందన్నారు. కిష్టాపురం, వజీరాబాద్, ముదిమాణిక్యం, ముల్కలకాలువ, జాన్‌పాడ్ మేజర్లు ఉన్నాయని, ఎన్నో ఏళ్లుగామరమ్మతులకు నోచుకోవడం




లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశంజరిపిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాల్వకట్టల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా భారీ నీటి పారుదలశాఖమంత్రి ఉన్న మీరు నీటి పారుదలశాఖ అధికారులతో కలిసి ఒకసారి కాలువలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి,డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, కృష్ణయ్య, బిక్షం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,

భువనగిరి, జూన్ 18 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచారం మరియు ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సందర్భంగా సంబంధిత అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.పర్యటన షెడ్యూల్ ఇలా ...ఉదయం 8:00 గంటలకు మంత్రి హిమాయత్ సాగర్, హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 9:00 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామం (తుర్కపల్లి మండలం)కు చేరుకొని, ఇందిరమ్మ



ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు బండా సోమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలిస్తారు.ఈ పర్యటనకు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,పోలీసు శాఖ అధికారులు, భద్రతా బందోబస్తు ఏర్పాట్లను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే ఇంద్రమ్మ ఇండ్ల పంపిణీ , నిర్మాణ పర్యవేక్షణ మంత్రివారి పర్యటనలో ప్రధాన అంశాలుగా ఉన్నాయి.అత్యున్నత స్థాయి భద్రతా ఏర్పాట్లు: హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్ అవసరమైన భద్రతా, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లను చేశారు.ఈ పర్యటనలో జిల్లాల అభివృద్ధికి సంబంధించి కీలక ప్రణాళికలు, పరిశీలన కార్యక్రమాలు చేపట్టనున్నారు. మంత్రి పర్యటన ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

చౌటుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త

స్వయం ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చుకుని ఆర్థిక స్వాలంబన సాధించాలని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరిటాకు భోజనం హోటల్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన ప్రియులకు అనుగుణమైన రుచులతో భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బడుగు లక్ష్మయ్య, గుమ్మడి అంజిరెడ్డి, సుంకరి జంగయ్య, వర్కాల వెంకటేశం, వెంకట్‌రెడ్డి, కందగట్ల బిక్షపతి, బొబ్బిళ్ళ మురళి, రమేష్, ముత్యాల పాపిరెడ్డి, నల్ల పర్వతాలు, గోవిందాచారి, కోటేష్, చంద్రశేఖర్, నర్సింహా, బొడిగె బాలక్రిష్ణ, రవి, సిలివేరు రాజు, బోదుల గణేష్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్ తదితరులున్నారు.



## పులను తనిఖీ చేస్తున్న ఏడిఏ

తిరుమలగిరి జూన్ 18 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం లోని ఎరువుల షాపుల డీలర్లకు తుం గతుర్తి ఏ డి ఏ ఎల్ రమేష్ కుమార్ ఫెర్టిలైజర్ షాపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఉన్నటువంటి ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. డీలర్లు అందరూ ఎంఆర్పి ధరలకే ఎరువులు మరియు విత్తనాలు విక్రయించాలని సూచించారు , అట్లానే ఎరువులతో ఏ ఇతర మందులు లింకు పెట్టవద్దని సూచించారు మండలంలోని మన గ్రోమోరు వాసవి ట్రేడర్స్ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్, వరలక్ష్మి ఫెర్టిలైజర్స్ అండ్ తిరుమల ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఆయన వెంట ఏవో నాగేశ్వరరావు ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు ఉన్నారు

## స్కూల్కు మండల స్థాయి ఎంపిక ఆన్లైన్లో దరఖాస్తులు

.తిరుమలగిరి జూన్ 18 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట్ కరీంనగర్ అదిలాబాద్ 2025 26వ సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల మండల స్థాయి ఎంపిక ఈనెల 20న శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి లో నిర్వహించబడునని మండల విద్యాధికారి । శాంతయ్య తెలిపారు.ఆయన తెలిపారు 20 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 జూన్ వరకు, అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి జులై 5వరకు ఎంపిక జరుగుతుంది. ఆయన తెలిపారు హకీంపేటలో బాలురులకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు కరీంనగర్ లో బాలురులకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది. ఆయన సూచించారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 !! 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్‌ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ఎత్తు బరువు మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆయన అన్నారు. వయసు ధృవీకరణ పోస్టర్ బోన్ అల్ నార్మలిటిస్ లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆయన చెప్పారు 01092016 నుండి 308 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులని ఆయన అన్నారు 07 6 2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యింది. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవా ల్సిందిగా ఆయన కోరారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

చౌటుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త

ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాలను అమలు చేయాలని బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విచ్చల విడిగా ఫీజులను వసూళ్ల చేస్తూ స్టేషనరీల పేరా రూ.లక్షలు పేద కుటుంబాల నుంచి దండుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకున్నా ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడంలో ఆ శాఖా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు పూర్తిగా ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, జూన్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వ అనుమతులు లేని నారాయణ స్కూల్, అబిటస్, శ్రీ చైతన్య పాఠశాలల భవనాలకు మున్సిపాలిటీ పర్మిషన్ లేవని, ఆయా పాఠ శాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో బుధవారం సమాచార హక్కు చట్టం కింద మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, ఒంటెద్దు లింగస్వామి, గంగదేవి శివ, నోముల సుకుమార్‌రెడ్డి, మహ్మద్ అలీ తదితరులున్నారు.



# ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు

**వరికి ప్రత్యామ్నాయ పంటలు పై రైతులు శ్రద్ధ పెట్టాలి**

**.సమీకృత వ్యవసాయ సాగు పద్ధతిని పరిశీలించిన**

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*సూర్యాపేట జూన్ 18 (ప్రభాతవార్త:*



ఆయిల్ పామ్ సాగు చేయటం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారంజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చివ్వెంల మండలము బి.చందుపట్ల గ్రామం లో గల మార్కాల వెంకట రెడ్డి ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగు వివరాలను, వారి క్షేత్రం లో ఆయిల్ పామ్ తో పాటు మామిడి, కొబ్బరి, అన్నీ రకాల పండ్లు, నాటు కోళ్ళు మరియు గొర్రెల లను సమీకృత పద్ధతిలో సాగు విధానం గురించి రైతు నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాలిసిన యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. జిల్లా లో ఆయిల్ పామ్ గెలల కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకై అంధిస్తున్న ప్రోత్సాహకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ పామ్ ను సాగు చేయవలసిందిగా జిల్లా రైతులకు కలెక్టర్ సూచించారు.సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగు చేసిన ఆయిల్ పామ్ పంట చేతికి వస్తుండడం అలాగే గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంటోందని ఇన్నాళ్లు ఎప్పుడో నాలుగేళ్ళకి వచ్చే పంట కోసం ఇప్పటినుండే కష్టపడి సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్ పామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని దీంతో జిల్లాలో సాగు పెరుగుతున్నదని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందని ఆయిల్ పామ్ పథకంలో పెట్టిన టార్గెట్ లో ఇప్పటి వరకు సుమారు 400 ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండడంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిం చేందుకు పలు చర్యలు తీసుకుంటోందని దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి, పత్తి పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉందని దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్ పామ్ గణ నీయంగా పెరుగుతోందనిఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని నాటిన నాలుగో యేడు నుంచి పంట చేతికి వస్తుందని మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని కలెక్టర్ అన్నారు.మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవ చ్చని నాలుగోయేడు నుంచి పంట ఎకరాకు కనీసం 810 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ కు ప్రోత్సాహం..వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు.నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి ఫలితంగా ఆదాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తున్నదని దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్రంలో 202021 నుంచి ఆయిల్ పామ్ మిషన్ కొనసాగుతోందని అన్నారు. రైతులకు రాయితీలు ఇచ్చి సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం చేయటం జరుగుతుందని మార్కెట్ లో రూ.193 నుంచి రూ.200 ఉండే ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తోందని అలాగే డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని ఒక ఏకరానికి మొత్తం రాయితీ గా రూ. 50,918/ ప్రభుత్వం అంధిస్తున్నదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన శివారులో తూము వెంకన్న, తూము సత్యనారాయణ 14 ఎకరాల విస్తీర్ణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగు చేయగా మొదటి కోతను 13.06.2025 న కోశారని పంటను తుంగతుర్తి మండల కేంద్రంలో పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతు నేరుగా విక్రయించాడని మొదటి కోత లోనే పది టన్నులు దిగిబడి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం టన్ను ధర 18 వేల 748 రూపాయలు ఉండగా పది టన్నులకు గాను ఆ రైతుకు లక్ష 87 వేల రూపాయలు రావడంతో ఆనంద పడుతున్నారని అధికారులు కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారిణి స్వాతి, మండల ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , పతంజలి కంపెనీ ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహించొద్దు

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

*మోతె జూన్ 18 (ప్రభాత వార్త..*






విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షి ంచేది లేదని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, కస్తూర్బా పాఠశాల, జడ్పీ పాఠశాల, అంగన్వాడి కేంద్రం 1, గ్రోమోర్ కేంద్రాలను బుధవారం పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డ్రెస్సింగ్ రూమ్ ,స్టోర్ ,ఫార్మసీ ,ప్రసూతి గది ఆపరేషన్ థియేటర్లను ఏఎంసి రిజిస్టర్ పరిశీలించారు. రోగుల గదిని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. వైద్యురాలు బిందును ఓపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణంతో పాటు గదులను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా పాఠశాలలో తయారుచేసిన ఆహార పదార్థాలను కూరలను స్వయంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం 1లో చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఎలా జరుగుతుందని టీచర్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వద్ద ఉన్న మురికి కాలువలో చెత్త ఉండడాన్ని గమనించి వెంటనే శుభ్రం పరచాలని ఎంపీడీవో ఆంజనేయులును ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించి పిల్లల అందిస్తున్న కూరగాయల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గదిలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ స్థితిగతులను, మూత్రశాలలను ఎప్పటికప్పుడు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్ , డీఈఓ జ్యోతి , ఎంపీడీవో ఆంజనేయులు ,ఫార్మసిస్ట్ విజయశ్రీ, ఉపాధ్యాయులు లక్షీ ్మ, కామేశ్వరి పాల్గొన్నారు

# సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్పీ నరసింహ**

*.మోతె..జూన్ 18 (ప్రభాత వార్త*



..సాంకేతికతను సద్వినిచేసుకుంటూ బాధితులకు సత్వర సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలి ంచారు. మండలంలో తరచుగా నమోదవుతున్న కేసులు ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పనిచేయాలని నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు జరిపి భాదితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. గ్రామాలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సాంఘిక చర్యలు, బెట్టింగులు, జూదం లాంటివి లేకుండా చూడాలని కోరారు. గ్రామాలలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, రహదారి వెంట రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. గ్రామాలలో రికార్డులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, విధులు పెట్రో కార్ విధులు నిర్వహించే పోలీసులు ఘటనా స్థలాలకు సత్వరమే చేరుకొని బాధితులకు భరోసా కల్పించాలన్నారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడద్దని ఏదైనా ఊరికే రాదని గ్రహించాలని, అపరిచితులకు వ్యక్తిగత వివరాలు తెలుపవద్దని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని వ్యవసాయ పనిముట్లతో నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని డ్రైవర్లకు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ చేతుల మీదుగా చెక్కుల పంపిణి

*మాడుగులపల్లి, జూన్ 18(ప్రభాత వార్త*



వివాహానంతరం, మహిళలు కళ్యాణ లక్షి ్మ పథకానికి దరఖాస్తూ చేసుకున్న, నల్గొండ నియోజకవర్గం పరిధిలోని మండలానికి చెందిన, 18 మంది లబ్ధిదారులకు బుధవారం నాడు తహసీల్దార్ కార్యాలయం లో, తహసీల్దార్ సురేష్ కుమార్ చేతుల మీదుగా చెక్కులను అందచేశారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం కింద దరఖాస్తు చేసుకున్న మహిళలకు కళ్యాణ లక్షి ్మ పథకం కింద, మాడుగులపల్లి, చెర్వుపల్లి, ఇందుగుల గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు మంజూరైన 18 లక్షల 2 వేల రూపాయల చెక్కులను అందచేసినట్లు తెలిపారు.వారివెంట నయబ్ తహసీల్దార్ కత్తుల సైదులు గిర్ధవర్ రేణుక, రెవిన్యూ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులున్నారు.